[illegible] శుక్రవారం రు. 1.50 లు

# జమీన్ రైతు



సంపుటి: 61 సంచిక 33 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు • మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు: నెల్లూరు డోలేంద్రప్రసాద్

## చెన్నా మెడకు పామైచుట్టుకున్న పత్రికా వార్త!

(మా ప్రత్యేక విలేఖరి)

రాష్ట్రంలో రాజకీయవాతావరణం హఠాత్తుగా మారిపోయింది. అధిష్ఠానవర్గాన్ని మంచిచేసుకోవడానికి ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి అనుయాయులు పన్నిన ఒక పథకం తిరిగి ముఖ్యమంత్రి మెడకు పామైచుట్టుకున్నది.

మంత్రివర్గ విస్తరణకు, టికాకు కల్గిస్తున్న మంత్రుల ఉద్వాసనకు అనుమతి సంపాదించడానికి ప్రయత్నిస్తున్న చెన్నారెడ్డి అనుయాయులు. అధిష్ఠానవర్గంపై మరింత వత్తిడితేవడానికి డక్కన్ క్రానికల్లో ఒక సుదీర్ఘవ్యాసం వ్రాయించారు. అధిష్ఠానవర్గం చెన్నారెడ్డి చేతులు కట్టిపారేసిందని, ఏపనిచేయడానికీవీలులేకుండా కట్టడిచేసిందని, దీనిఫలితంగా రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ప్రతిష్ఠ దిగజారిపోయే ప్రమాదమున్నదని ఆ పత్రికలో వ్రాయించారు.

చెన్నారెడ్డిగారిని కమలాపతి త్రిపాఠీ కంటే సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా వర్ణిస్తూ, మొన్నటి ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి చెన్నారెడ్డిగారే కారకులని, అటువంటివాడిని కించపరచడం అన్యాయమని వ్యాఖ్యానించారు.

డక్కన్ క్రానికల్ అంటే చెన్నారెడ్డి గారి అంతరంగికులైన శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి పత్రిక. వ్రాయించింది టి.ఎస్. రెడ్డి, పోషించిన అనుయాయ ఎమ్మెల్యేలు. వారి పర్యవేక్షణం ఈ వ్యాసం, దాన్తిద్వారా ఢిల్లీ నాయకులకు రాష్ట్ర రాజకీయ పరిస్థితిపట్ల ఒక అవగాహన ఏర్పడుతుందని, తద్వారా వారు నాన్పుడుతో నెట్టుక వస్తున్న విషయాలపై ఒక నిర్ణయం తీసుకుంటారని భావించారు. అందుకే మొదటి పేజీలో బ్యానర్ స్థాయి వార్తతోబాటు, లోపలిపేజీలో పెద్ద లీడ్ ఆర్టికల్ వ్రాయించారు.

అయితే అది అనుకోనిరీతిలో అధిష్ఠానవర్గం ఆగ్రహానికి కారణభూతమైంది. పత్రిక వెలువడగానే వల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆ కటింగ్‌ను ఢిల్లీకి తెచ్చి, అధిష్ఠానవర్గంపై చెన్నారెడ్డి తిరుగుబాటు చేస్తున్నాడని ఆరోపిస్తూ రాజీవ్‌కు జాబు వ్రాశాడు. కుముద్‌బెన్‌జోషి అది రాజీవ్ గాంధీ టేబుల్‌పైకి వెళ్ళేట్లు చేసింది. ఇంకా ప్రక్క శ్రీ పి. రామచంద్రారెడ్డి వంటివారుకూడా ఆ కటింగ్‌ను ఢిల్లీకి పంపారు.

అసలే హైదరాబాద్ విమానాశ్రయంలో రాజీవ్‌గాంధీకి వీడ్కోలు చెప్పడానికి మంత్రులెవ్వరూ రాకుండా అవమానించారా

—కొరవ 6 వ పేజీలో

### జనార్దనరెడ్డి జిల్లాకు ప్రసాదించిన వరం

## ఈఏడాదినుంచే మెడికల్‌కాలేజి ప్రారంభం!

రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి తన రాజకీయజీవితం సార్థకమయ్యే మహోపకారం చేయబోతున్నారు. నెల్లూరుజిల్లాలో ఈ ఏడాదినుంచే మెడికల్‌కాలేజి ప్రారంభింపచేస్తున్నారు; నాలుగు దశాబ్దాలుగా నెల్లూరీయులు కంటున్న కలను నిజంచేయబోతున్నారు.

జనార్దనరెడ్డి ఇటీవల తన సతీమణి శ్రీమతి రాజ్యలక్ష్మితో కలిసి అమెరికా వెళ్ళొచ్చారు. అక్కడాయన పలువురు ఆంధ్రులను కలిసి. వారి సంపద, వారి ప్రతిభాప్రావీణ్యాలను స్వరాష్ట్రం, స్వంత జిల్లా శ్రేయస్సుకు వినియోగించవలసిన ఆవశ్యకతను వివరించారు. జనార్దనరెడ్డిగారి మాటల చాతుర్యానికి ప్రభావితుడైన స్వామినాథరెడ్డి అనే ఆంధ్రుడు నెల్లూరు జిల్లాలో అతిపెద్ద మెడికల్ కాంప్లెక్స్ నిర్మించడానికి సమ్మతించారట. దేశంలోనే అతిపెద్దదైన వైద్యసంస్థగా దీన్ని రూపొందించాలన్నది ఆయన సంకల్పం.

—కొరవ 6వ పేజీలో

# 'ఫైన్' రకంగా పనికివచ్చే మొలగొలుకు తయారుచేయండి

''మొలగొలుకును సూపర్ ఫైన్ రకంగా పంగటి పనేయుటకు ప్రయత్నించాము; కేంద్ర వ్యవసాయ మంత్రిగా పనిచేసిన శ్రీ దేవీలాల్ ... అనేకసార్లు అడిగాము; దాన్ని నాణ్యతను నిర్ణయించి ఎక్ పార్స్ చేయాలని; కేంద్ర వ్యవసాయశాఖ మొలగొలుకు నాణ్యతను తేల్చే విషయం ఎఫ్. సి. ఐ. కి అప్పగించింది. అక్కడ అపసరమైతే అధికారి నెల్లూరు వి. ఆర్. కాలేజి విద్యార్థి వినాయక్ అనేవారే. ఆయనకు నెల్లూరంటే అభిమానం వుంది. కాని ఆయన మాత్రం ఏమి చేయగలుగుతారు!

దాన్ని నాణ్యతకు ఎఫ్. సి. ఐ. అనుసరించే ప్రమాణాలు గీటురాయి కావు! మొలగొలుకు ప్రాశస్త్యం మనకు తెలుసు — అన్నం రుచిగా వుంటుంది; నిల్వవున్నా పాడైపోదు; తమిళనాడు వగైరా రాష్ట్రాలవారు మొలగొలుకు బియ్యం కొరకు పడిచస్తారు. కాని ఇవన్నీ ఎఫ్. సి. ఐ. వారికేమి తెలుసు! వారి పొడవు లావుల ప్రమాణాలలో మనది సూపర్ ఫైన్ కాదుగదా, ఫైన్ రకంగాకూడా పరిగణించటం లేదు''

''ఫైన్ పేరుపొందిన సన్న మొలగొలుకు పోయింది. దానిస్థానంలో అనేక రకాల మొలగొలుకులు వచ్చాయి. ఏ జిల్లా మొలగొలుకులూ గుర్తింపబడలేదు; దొంగ మొలగొలుకులు అంటున్నారు. అందువల్ల నెల్లూరు వరి పరిశోధనాకేంద్రం వారికి నేనొక విజ్ఞప్తి చేస్తున్నాను. సూపర్ ఫైన్ కాకపోయినా, ఫైన్ రకం క్రిందకు వచ్చే విధంగానైనా కొత్తగా ఒక మొలగొలుకు రకాన్ని తయారుచేయండి; అప్పుడు రైతులకు మంచిధర వస్తుంది''

—14 తేది నెల్లూరు వరి పరిశోధనా కేంద్ర మాజీ రజతోత్సవ సమావేశానికి ప్రారంభోత్సవం చేసిన వ్యవసాయశాఖ మాత్యులు శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి సూచించిన వలకరింపు మొలగొలుకును దాక్షిణాత్యమైన రాష్ట్రాలలో చేర్పించి నెల్లూరు రైతాంగానికి సహాయపడుటకు కర్తవ్యాలలో వ్యవసాయశాఖామంత్రిగా వున్న వ్యక్తులు కె. కె. షెడ్డి రెడ్డి కన్మారెడ్డిగారను డి. నేటి వ్యవసాయమంత్రి జనార్దనరెడ్డి వరకు దాదాపు మున్నేళ్ళ నుండి పెదరో మంత్రులు చేసిన కృషి నిష్ఫలమైపోయింది;

> * నెల్లూరు వరి సరిళో ధనాకేంద్రానికి మంత్రి జనార్దనరెడ్డి సూచన
> * 25 లక్షల భవనాల ప్రారంభోత్సవం
> * దొంగ మొలగొలుకట ఇదెవరి మాట!
> * చేపలు రొయ్యల పరిశోధనకు కాలేజి

ఎఫ్. సి. ఐ. వారి మాటే మాటగా చెల్లుబడి అయిపోయింది! ఏ బియ్యాన్ని ఆ ప్రాంత ప్రజలు ప్రీతిపాత్రమో, ఏ బియ్యానికైతే బహుళ సంఖ్యాకుల ప్రాశస్త్యం వుందో, ... ఏ బియ్యానికైతే తక్కిన అన్నిరకాలకంటే గిరాకీయెక్కువ ధరకూడా ఎక్కువగా వుంటుందో, ఏ బియ్యాన్ని వచ్చే సమైనిగా ప్రజాపతినిధులైన రాష్ట్ర మంత్రులు, శాసన సభ్యులు, ప్రజాసంఘాలు ఘోషిస్తున్నాయో, వాటన్నిటినీ వినిపించని రీతి ప్రజాస్వామ్యంలో అధికార్లు తమ మాటే నెగ్గించుకోవడమంటే విడ్డూరమైన విషయం చేసుకుందాం. ఎందుకీ తంత్రాలు, వరికేద్దాం!

నెల్లూరు వరి పరిశోధనాలయానికి 25 లక్షల వ్యయంతో భవనాలు, సిబ్బందికి గృహాలు నిర్మించబడ్డాయి. 1986 జనవరిలో పరిశోధనాలయంలో జరిగిన రైతు దినోత్సవసభలో వ్యవసాయ విశ్వవిద్యాలయం కులపతి డాక్టర్ ఎ. అప్పారావుగారు పరిశోధనా కేంద్రం స్వర్ణోత్సవం నాటికి—1987 జూలై నాటికి—భవన సముదాయం సాక్షాత్కరింపగలదని చెప్పారు. అంతేకాదు ఆ భవనాలకయ్యే మొత్తం వ్యయం 39లక్షలనికూడా అన్నారు. భవనాల నిర్మాణానికి మూడు నాలుగేళ్ళ ఆలస్యం పెద్ద ఆలస్యం క్రిందలెక్క రాదు; కాని ధరలు పెరుగుదలనుబట్టి మొత్తం పెరగవలసిందిపోయి, అనాడు ప్రకటించినదానికంటే పద్నాలుగు లక్షలు తగ్గిపోయిందెందువల్ల? ఏమైనా ఆ ప్పారావుగారు వైస్ చాన్సలర్‌గా వున్నప్పుడే భవనాలు పూర్తికావడం, ఆయన ఆధ్వర్యంలోనే ప్రారంభోత్సవం జరగడం సంతోషదాయకం. సౌకర్యాలైతే వున్నాయికాని, కొత్త భవనాలు జరపై ఒకటవ తేదీనాంటిలో అడుగుపెట్టే సమయంలో వుండవలసినంత ఆండగా, ఆరునాలనంగా లేవు; వ్యవసాయరంగము, రైతాంగము ఎట్లా చిన్నచూపుకు గురియవుతున్నారో ఇవి అట్లనేవున్నాయి. సింహద్వారానికిమాత్రం ఆల్యూమినియం ఫ్రేంతో అద్దాలు బిగించిన సుందరమైన తలుపులు బిగించారు. తక్కిన గదుల తలుపులు, ద్వారబంధాలు సాదాగా సిరాగా వుండవచ్చు కాక. మొజాయిక్ ఫ్లోరింగుకుకూడా నోచుకోకపోవడం దౌర్భాగ్యమే. ఫ్లోరింగు మామూలు గచ్చు అయ్యేసరికి పేడగా, అతిపేలవంగా వెలవెలబోతున్నట్లుగా కనపడుతున్నది అంత పెద్ద భవనం! వుత్తమ అభిరుచులు గల్గిన వ్యవసాయ మంత్రి దీన్నిగుర్తిస్తూ దీన్ని గురించి ఏమీ వ్యాఖ్యానించలేదెందువల్లనో!

ఎత్తుగా పెద్దవేదిక, వేదికపైన ఒక్క కుర్చీకూడా ఖాళీలేకుండా ముఖ్యులతో నింపారు. మంత్రికి వ్యవసాయశాఖవారి పూలమాలలు, బొకేలు, ఆదిమాద్రిగారి నివాదం ఆట్టహాసమువున్న ఆనంతరం స్వాగతం ఇచ్చారు. కార్య పూడిక తీయడంలోజరుగుతున్న అన్యాయం అరికట్టమనే అట్లలి. ''అవేమిటి అని అడ్డులు వట్టుకున్నవారిపదిగాను, మాకేమి తెలుసు పట్టుకోమన్నారు పట్టుకున్నాము అని వారు జవాబిచ్చారు'' అంటూ శ్రీ జనార్దన

—కావర 9 వ పేజిలో

## పినాకినీ తీరం

### మామూలుకు స్వస్తి

జిల్లా కేంద్రాలలో రిపబ్లిక్ దినోత్సవాలకు కలెక్టరు, ఆగస్టు 15 తేది (స్వాతంత్ర్య దినం) అయితేనా కేంద్రిన మంత్రి వందనస్వీకారం చేయడం మామూలు. అదేవిధంగా దేశరాజధానిలో రాష్ట్రపతి, ప్రధాని; రాష్ట్ర రాజధానిలో గవర్నరు, ముఖ్యమంత్రి వందనం స్వీకరించడం రివాజు.

ఎందువల్లనో ఈ ఆగస్టు 15న మంత్రుల వందనస్వీకారాన్ని వద్దు చేశారు ముఖ్యమంత్రి చెన్నారెడ్డి; ఆ రోజుకు అందరినీ హైదరాబాదుకు రమ్మని మన్నారట. జిల్లాలో స్వాతంత్ర్యదినం రోజుకూడా కలెక్టర్లే వందనస్వీకారంచేసి, అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షించారు. హైదరాబాదులో ఆనుపూర్వం యధా ప్రకారం వందనస్వీకారాన్ని పొందారు ముఖ్యమంత్రి!

చెన్నారెడ్డిగారి ఈ సాంప్రదాయ విరుద్ధ చర్యకు కారణమేమిగా వుంటుంది? జిల్లాలో ఎవరు ఆ గౌరవం పొందాలనే వివాదం తలెత్తుతుందనా? తన మంత్రులకు అంత పెద్ద గౌరవం ఇవ్వడం ఇష్టం లేకనా? మంత్రివర్గ పునర్నిర్మాణం దృష్ట్యా అందరూ హైదరాబాదులో వుండడం అవసరమనుకున్నందువల్లనా? కారణం ఏదైనాకావచ్చు, స్వాతంత్ర్యదినోత్సవం వంటి జాతీయ పర్వదినంలో ప్రజాప్రతినిధులైన మంత్రులకు ప్రమేయం లేకుండాచేయడం సమంజసంగాలేదు, ఒకవిధంగా ఇది అప్రజాస్వామిక చర్యే అవుతుంది!

కలెక్టర్లు పరాయివారుకాదు; మనలో ఒకరే. వీరు అధికారులు, వారు ప్రజాప్రతినిధులు ఎన్నుకోబడినవారనిన్నీ, మరేమైన తేడాలేదు. పూర్వమైతే స్వాతంత్ర్య సమరంలో త్యాగాలుచేసి, జైళ్ళపాలై కారాగారవాసం పడినవారు మంత్రులుగా వుండేవారుకాని, ఇప్పుడు అటువంటివారు అరుదు. పైగా జిల్లాలో మంత్రులంటే ప్రజల మధ్య ఎక్కువగా తిరిగేవారు, మెలిగేవారు, వారి సమస్యలు తెలిసినవారు కలెక్టర్లే అందువల్ల ఆగస్టు 15 తేది మంత్రులు బదులు కలెక్టర్లు వందన స్వీకారం చేసేందువల్ల కారణమేమిలేదు; జాతీయపతాకానికి అంటుకునే అపవిత్రతలేదు. ఎప్పటినుంచో వస్తున్న సాంప్రదాయానికి ఈ సంవత్సరం ఎందుకు భంగం కలిగాల్సి వచ్చిందో!

### పొరపాటు

గతవారం ''యానాదిరెడ్డి మంత్రిత్వం'' శీర్షిక క్రింద కొన్ని పొరపాట్లు దొర్లాయి. ''...బయట రాజకీయాలలో ఆయనను వమ్మా చేసదివారులేరు'' అని వడింది. చేసదివారు అని ప్రాయడం నా వుద్దేశ్యంకాదు; పొరబడని వారు అనేది నా అభిప్రాయం. వదప్రయోగంలో జరిగిన అజాగ్రత్తకు చింతిస్తున్నాను.

''మంత్రిత్వంవంటి ఉన్నత పదవిలో హైదరాబాదులోనే కూర్చునే పరకంద్రుదుకాదు... మంత్రుల ఆకర్షణ ఉంటే పదవిచేయుచుకోగల సమర్థులేకాని తననూ అందరూ కాదనలే మంత్రిత్వంలో ఇమడకోవాలనుకొనే ధాతువుకాదు' —అని వుండాలి. పొరపాటైనదే. సదిస్తాను. తర్వాత వారాధనం కోసం జానకి వెనుక వెంకట్రామిరెడ్డి, యానాదిరెడ్డి మంత్రిత్వ కాలంలో వదిలారని నేను వ్రాసిన దానిలో పొరపాటని తర్వాత తెలిసింది.

కావలి పాలిటెక్నిక్ పూర్వాపరాలు నిరాధారమేమీకాదని రాజకీయవర్గాలద్వారా తెలిసింది. మంత్రివర్గ పునర్నిర్మాణం జరిగితే, శ్రీ శ్రీనివాసులురెడ్డి మంత్రిత్వం నుండి తొలగించబడితే గిడితే, ఆ కుర్చీలో తాను కూర్చోవాలనుకునే ఆలోచన యానాదిరెడ్డిగారిలో వుందని, దానికోసం ఆయన ప్రయత్నంకూడా కొనసాగిస్తున్నారని వదంతులు వినిపిస్తున్నాయి. వేమన హయాంలో మంత్రిత్వాలు శాసన సభ్యత్వాలవంటి పదవులు వున్నట్లులేదు, వుండివుంటే బ్రహ్మనైనాపట్టు దిమ్మ తెగులు జాబితాలో పేరునికూడా చేర్చి వుండేవాడు!

మంత్రిత్వంకోసం యానాదిరెడ్డిగారు ప్రయత్నం చేసుకోవడాన్ని ఆక్షేపించలేము. శాసనసభ్యులైన ప్రతిఒక్కరికి ఆ హక్కు, ఆశలు వుంటాయి. కాని వరి విధివిధానాలుగా పట్టుమని ఒకటోరకం కూర్చోలేని యానాదిరెడ్డి, ఒకవేళ మంత్రిత్వమనేదవస్తే, దానికి బంధీకాగలరా అనేది సందేహం; ఆరోగ్యం బాగలేనివారు రాష్ట్రమంతా ఎట్లా కలియతిరుగగలుగుతారు అనేది అనుమానం; చేతులను నోటిని ఎట్లా కట్టేసుకుని ఉంటారంగలరారు అనేది ప్రశ్న. మంత్రిత్వ పుకారుమాడు ఇవన్నీ ఆలోచించారా? నరేసరి!

శ్రీనివాసులురెడ్డిగారు తొలగించబడడం నిజమై ఆస్థానం నెల్లూరుకే ఇవ్వబడేట్లుంటే మరొకరుండారు ఆశించరా? ప్రయత్నించరా? కులము అనంటే కమ్మవారని ఆగ్రహించారని నాలాయంకాదు.

### ఏగిరి అమెరికాలో వాలాలనిపిస్తూంది!

అడవాటంపాటు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు, మూడు వారాల పాటు

—కావర 9వ పేజిలో

# జమీన్‌రైతు

## తొందరపడవద్దు!

మూడురాష్ట్రాలమధ్య తలెత్తిన కృష్ణ మిగులుజలాల సమస్య రావణాసురుడి కాష్ఠంవలె రగులుతూనే వుంది. ఏ ముహూర్తాన తెలుగుగంగ పథకం ప్రారంభమైందోగాని, ప్రతిదీ ఆటంకమే; అడుగడుగునా అవాంతరమే. వ్యవసాయరంగా సుసంపన్నమైన కోస్తా జిల్లాల ఉపయోగపడే నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టులు కట్టేటప్పుడు ఏసమస్యా రాలేదు. పాపం అల్లాడే నెల్లూరు, రాయలసీమ రైతాంగాని ఉద్దేశించిన ప్రతిపథకమూ ప్రతిబంధకాల పంజరంలో చిక్కుకపోతున్నది. అది మన రైతుల ప్రారబ్ధమేమోమరి!

ఈ సమస్యను లేవనెత్తింది ఎన్.టి.ఆర్! తెలుగుగంగ విషయంలో అనవసర ప్రచారార్భాటానికిపోయి, లేనిపోని గొప్పలు చెప్పి, పొరుగురాష్ట్రాలలో అనవసర అనుమానాలు రేకెత్తించాడు; దాన్నొక అంతర్రాష్ట్ర సమస్య చేశాడు. మద్రాసుకు నీళ్ళిచ్చే పథకమని చెప్పి, పనిజరిపించేసివుంటే ఎవరి అభ్యంతరమూ వుండేదికాదు. సమస్యను సృష్టించినవాడు, దాన్ని పరిష్కరించాడాఅంటే అదీలేదు. మూర్ఖంగా ప్రవర్తించి, చర్చలకు రానుపొమ్మన్నాడు. స్వర్గీయ ఎం.జి.ఆర్., తాను చర్చలకు పోయినప్పుడు 'తలనొప్పి' సాకుతో తనను అవమానించాడన్న కారణంగా వ్యక్తిగత ప్రతిష్ఠకు రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టాడాయన.

చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రి కాగానే తిరుపతిలో సమావేశం జరిపి చర్చలుజరపడంతో తెలుగుగంగకు పట్టిన ఏలినవారిశని వదలుతుందనే అనిపించింది. కానీ ఇప్పుడు వినవస్తున్న వార్తలనుబట్టి, ఈ సమస్యను పరిష్కరించిన ఘనతను పొందడానికి, వ్యక్తిగత ప్రతిష్ఠ పెంచుకోవడానికి ఆయన మరొకరూపంలో రాష్ట్రానికి అపకారం చేయనున్నాడా అన్న సందేహం కలుగుతున్నది.

బచావత్ ట్రిబ్యునల్ నిర్ణయంప్రకారం కృష్ణామిగులుజలాలు పూర్తిగా ఆంధ్రులహక్కు. కృష్ణలోని నికరజలాలను ఆంధ్రకు 800, మహారాష్ట్రకు 600, కర్ణాటకకు 700 టి.ఎం.సి.లుగా పంచి, మిగులుజలాలపై తక్కిన రెండు రాష్ట్రాలకూ 2000 సంవత్సరం వరకు ఎటువంటిహక్కూ వుండదని స్పష్టంగా నిర్దేశించింది. అయితే చెన్నారెడ్డిగారు బచావత్ అవార్డుతో నిమిత్తంలేకుండా ఆంధ్రకు 50 టి.ఎం.సి.ల మిగులుజలాలు ఇవ్వనీ, తక్కినవి మహారాష్ట్ర, కర్ణాటకలు వాడుకోవచ్చని ప్రతిపాదించినట్లు వార్తలు వస్తున్నాయి. ఇది నిజమైతే మాత్రం రాష్ట్రానికి తీరని అన్యాయం చేయడమే అవుతుంది. కృష్ణ మిగులుజలాల ఆధారంగా తెలుగుగంగతోపాటు హంద్రీ-నీవా, గాలేరు-నగరి, శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రం వంటి పథకాలూ ఆధారపడి వున్నాయి. ఇవన్నీ కరువుసీమ అయిన రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి ఉద్దేశించినవి. ఈ పథకాల అమలుకు ఎట్టి పరిస్థితులలోనూ 50 టి.ఎం.సి.ల నీళ్ళుచాలవు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా పొరుగురాష్ట్రాలతో ఈమేరకు ఒడంబడిక చేసుకుంటే పై పథకాలన్నీ పాడుపడిపోతాయి. తొందరపడితే రైతాంగం మునిగిపోతుంది.

దానితోపాటు, నికరజలాల ఆధారంగా నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్టుల ఆయకట్టు అనుకున్నదానికంటే పెరిగింది. అక్కడ కేటాయింపుకంటే రెట్టింపు నీటివాడకం జరుగుతున్నది. ఎగువరాష్ట్రాలలో ఇంకా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికాలేదు కాబట్టి ఇప్పటివరకు ఇది సమస్యకాలేదు. వారు ప్రాజెక్టులు కడితే, నాగార్జునసాగర్‌కు తీవ్రమైననీటికొరత ఏర్పడుతుంది. దానికీ మిగులుజలాల అవసరంవస్తుంది.

ఈ పరిస్థితిలో మిగులుజలాలకు సంబంధించిన ఏ నిర్ణయమైనా విశాలమైన రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా జరగాలి. బచావత్ లెక్కప్రకారం సగటున 880 టి.ఎం.సి.ల మిగులునీరు కృష్ణలో వున్నట్లు అంచనా. నికరజలాలు 2060 టి.ఎం.సి.లు. ఒక్కొక్కసంవత్సరం 1000 టి.ఎం.సి.ల మించి నీరు రావడంలేదు. వరదలొచ్చిన సంవత్సరం 4000 టి.ఎం.సి.ల వరకు పారుతున్నాయి. ఈ పరిస్థితులలో నీటికొరత వున్న సంవత్సరాలలో ఎవరుచేయగల్గింది ఏమీలేదు. మిగులువున్న సంవత్సరాలలో 200 టి.ఎం.సి.లకు పైగా మన రాష్ట్ర పథకాలకు నీరు ఇచ్చే అవకాశం వుంది. నీళ్ళు సమృద్ధిగా వున్నప్పుడైనా రాయలసీమ గొంతు తడుస్తుంది. పైపెచ్చు ప్రాజెక్టులలో నీరు నిలిస్తే, భూగర్భ జల సంపద పెరిగి, రైతులు ఫిల్టర్ పాయింట్లపై కరువు సంవత్సరాలలో పంటలు పండించుకోగల్గుతారు.

# జమీన్ రైతు

16-8-1940
16 పేజీలు అణా

## నెల్లూరు ముచ్చట్లు

### అమ్యూజ్‌మెంట్సు

రైపేటలో సంతపేటలో ఒక జూదపుకాం ప్రారంభమైంది. ఇద్దరి వెనక ఒకమాటు ప్రారంభించబడి వీటిని జూదపుకాలలుగ గుర్తించి లైసెన్సులు రద్దుచేశారు. ఇద్దరాన్ని తిరుగా ప్రారంభించడం, వారు యుద్ధ ఫండుకు నెలకు రూ 1000 లు ఇవ్వడం, ప్రభుత్వం లైసెన్సు యివ్వడం విచారకరం.

వెంటనే దీన్ని రద్దు చెయ్యకపోతే దొంగతనాలు, మోసాలు వృద్ధికాగలవని పోలీసు చెవులో చెప్తున్నాము. వినండి. వినకపోండి!

### ఉప్పు పోలీసు

ఉప్పు సబ్ యిన్‌స్పెక్టరు శ్రీరాం కోటారెడ్డిగారు సెలవుపెట్టారు. ఎరులొచ్చిన మనుస్వామిగారుగూడా—

ఇప్పుడు తాత్కాలికంగా హెడ్‌కానిస్టేబిల్ యిన్‌ఛార్జిలోవుంది. మంచి ఏబిల్ ఆఫీసరు వుండవలసినదీ ఉప్పు పోలీసు స్టేషను. దీనికి పల్లెకు ఉప్పు కోరు. ఒక్కదినమున్నాగూడా ఉప్పుకో

దర్గ విశేషంగాను

### బిచ్చి బోర్డు

30 ఏండ్లుగా తన్ను పాలకబోర్డు పాలించు పాపం! సన్మానం చేయబడ్డారు. ఇరవు విరుపేర తిండికి అడుగరు. పేదవారు ప్రెసిడెంటుగా వర్ధిల్లుగలా అన్న సంతోషం యిలా పరిసమాప్తమౌతున్నందుకు విచారము

—పెద్దైసి

### హొస్టెంపాడు హరికథ

పెద్దమంటపంలో పదోతేది బన్నీ

## 50 ఏళ్ల క్రితం ఈ వారం

బాయిగారి రుక్మిణీ కల్యాణ హరికథా కాలక్షేపం వినే ప్రాప్తమిచ్చింది అదృష్టవశాత్తుగా—

ఆమె కథలో సంస్కృత సాహిత్య రసస్ఫురణ, తెలుగులో ప్రస్ఫుట పద్యపఠనాపైపుణి, సంగీతంలో అపార పోరవ, తమిళంలో మధుర సంభాషణాచతురిమ, ప్రియవాక్కు, భావస్ఫూర్తిమగలిగియున్నవి. సంస్కృత భాగవతంలోని పాటకచ్చేరిలో ఏవిధాటి సంగీతంకంటే మరే రసం వుండదు. ఇక్కడో! సంగీత మాధుర్యం, సాహిత్యాభిరుచి, కథాప్రవీణత, భక్తిప్రబోధము అన్నీ ఒకచోట వసగూడటం వల్ల అధిక్యాన్నిచ్చింది.

కొత్తపంథాత్రొక్కిన గృహస్థువు రామచంద్రకోదండరామిరెడ్డిగారు ప్రశంసార్హులు.

—ప్రేక్షకుడు

### రంగాగారికి తిరిగి 4 మాసాలు శిక్ష.

"కదలింపనే ఇద్దే శికలే వీరబత్తిని బలజ" అదర్శంగా గారు 26-8-40 తేది వజ్రాసి అఖిలభారత రైతుమహాసభలో రాజమహేంద్రవరంలో ఉపన్యాసం ద్వారాని ప్రభుత్వంవారు యిండియా డిఫెన్సు రూల్సు క్రింద మద్రాసు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టులో జరిగినకేసు విచారణ జరిగి 19-8-40 తేదిన జడ్జిమెంటు చెప్పిరి.

### తెలుగు స్టూడియో న్యూస్

నాగమ్మ: ఇద్దరు నాగమ్మలు. ఒక నాగమ్మ షూటింగ్ జరుగుతున్నది. రెండవ నాగమ్మ రెడ్డిగారి బిడ్డ. ఒకవరస సొమ్ము చేయించి పెట్టలే రెడ్డిగారి అమ్మాయి అడుగుపెట్టదు.

ఆంధ్రదేశాన్ని ఊపివేస్తుందేమో ఈ కాంనాగమ్మ.

• • •

మీరాబాయి: కృష్ణ పూజాపిరాసానికి ఎన్ని అవాంతరాలు కలిగినా అభక్తురాలు మానుతుందా? మళ్ళీ దిగ్విజయంగా సాగుతున్నది ఆమెపూజ.

• • •

సారథీవారు తృతీయాన్ని అన్వేషిస్తున్నారు.

# పోస్టల్ శాఖలో గోల్మాల్లూ వున్నాయి!

జిల్లాలో పోస్టల్‌శాఖ పనితీరుపట్ల జమీన్‌రైతు వ్రాసిన వ్యాఖ్యలు చాలా అద్భుతంగా వున్నాయి వాస్తవాలు అంత చక్కగా ప్రతిబింబించినందుకు నా అభినందనలు. పోస్టల్‌శాఖ అధికారులకు ఏమాత్రం ఆలోచించే గుణంవున్నా తమను, తమ శాఖను చక్కదిద్దుకోవాలి. ఈ సందర్భంగా పోస్టల్‌శాఖతో నా చేదు అనుభవాలుకూడా కొన్ని చెప్తాను. 1990 మార్చిలో గూడూరు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకునుంచి వెయ్యి రూపాయలకు డ్రాఫ్ట్ తీసుకొని, తిరుపతికి పంపాను. ఆ కవరు ఈనాటికి తిరుపతికి చేరలేదు. డూప్లికేట్ డ్రాఫ్టుతీసి పంపవలసివచ్చింది.

నాకు తెల్సినంతవరకు పోస్టల్‌శాఖలో కొందరు ఉద్యోగులు ఒక ముఠాగా ఏర్పడి ఆర్డినరీ పోస్టులోవచ్చే కవర్లను పరీక్షించి, డ్రాఫ్ట్ గనుకవుంటే కవరుతీసి డ్రాఫ్టులను మార్చుకుంటున్నారట. ఆర్డినరీ డ్రాఫ్ట్ అయితే మార్పిడి జరిగిపోతుంది; క్రాస్ చేసినదైతే చించి బుట్టలో పారేస్తున్నారట. అకౌంట్‌పేయి డ్రాఫ్టువల్ల డబ్బు నష్టం జరగకపోయినా - స్వంతదారుకు ఎంతో ధనవ్యయం, ప్రయాస, సమయం దండగైపోతున్నాయి. వ్యాపారస్తులైతే సకాలానికి ఆర్డరు అమలుజరగక నష్టపోతుంటారు. ఈ గోల్మాల్ పనులు అధికార్లదృష్టికి వచ్చినట్లులేదు.

గూడూరు —అవుల కొండయ్య

## రిజర్వేషన్లు రద్దుచేయాలి!

కులంవారీగా పెరిగిపోతున్న రిజర్వేషన్లసంఖ్యచూస్తే భయమేస్తున్నది. స్వాతంత్ర్యంవచ్చిన నలభైమూడేళ్ళ తర్వాత సమాజంలో అసమానతలను అంతమొందించడంపోయి, వాటిని పెంచిపోషించే రిజర్వేషన్ల సంఖ్యను పెంచుకుంటూ పోతున్నారు. నాయకులకు నిజంగా ఆయా కులాలపట్ల ప్రేమవుంది రిజర్వేషన్లు ప్రకటిస్తారో, లేక ఓట్లకక్కుర్తితో ఆ నిర్ణయాలు చేస్తున్నారో ప్రజలకు బాగా తెలుసు. నాయకులు దేశసమ




గ్రత, సంక్షేమందృష్ట్యా కులాతీతంగా పేదవారందరికీ ఉచిత భోజన వసతితో, ఉచిత విద్యాసౌకర్యం కల్పించాలి. ఎవరెంతకాలం చదివితే, ఏకోర్సు చదవాలని అభిలషిస్తే దానికి వసతి కల్పించాలి. ఉద్యోగాలలో మాత్రం కేవలం మెరిట్ ఆధారంగా తీసుకోవాలి రిజర్వేషన్లు రద్దుచేసి, పేదవారందరికీ సమాన అవకాశాలు కల్పిస్తేతప్ప అసమానతలు తొలగిపోవు.

నెల్లూరు —వాస్తు రామచంద్ర

## వెంకటేశ్వరపురం కోతుల బెడద

నెల్లూరు, పెన్నాబ్రిడ్జికి ఉత్తరంగా వున్న వెంకటేశ్వరపురంలో కోతుల బెడద ఎక్కువైపోయింది. కట్టనగలే ఇళ్ళలోకి దూరబడి వస్తువులు పట్టుకపోతున్నాయి. చెట్లు, పూలమొక్కలు వాటి స్వైరవిహారానికి బలైపోతున్నాయి. ఇళ్ళపైకప్పు రేకులు విరగ్గొడుతున్నాయి. కరవబోతకరవనొస్తున్నాయి. ప్రజలు భయపడిపోతున్నారు. మునిసిపల్ అధికారులు దయదల్చి ఈ కోతుల బెడద నివారించాలని మనవి.

నెల్లూరు —కె సుబ్రహ్మణ్యం

## గూడూరు ఆర్ ఎం ఎస్ రద్దు అన్యాయం

గూడూరు రైల్వే మెయిల్ సర్వీస్ కార్యాలయాన్ని శాశ్వతంగా మూసివేయ టానికి ప్రయత్నిస్తున్నారు. తపాలాశా ఖాధికారులు చేయబోతున్న ఈ చర్య అనుమానాస్పదమైనది.

ఉత్తర దక్షిణాలనుంచి వచ్చే రైళ్లన్నీ గూడూరుకు రాత్రిపూట చేరుకుంటాయి. నగరం వచ్చే రైళ్ళు అనేకం. హైదరాబాదు, ఢిల్లీ, మద్రాసు, కలకత్తా నగరాలనుంచి వచ్చే రైళ్ళ మెయిల్స్ని రాత్రి సమయాల్లో ఆర్ ఎం ఎస్ రాత్రి, పగలు పని చేసి, ఎప్పటికప్పుడు బాబులు అప్పుడే పార్టింగ్ చేసి చెలవరి ఆఫీసులకు పంపేలా ఉంది. ఆర్ ఎం ఎస్ ఆఫీసును శాశ్వతంగా ఎత్తివేసే చర్య చేపట్టినందువల్ల, రైళ్ళనుంచి దిగే మెయిల్ సంచులన్నీ ప్లాట్‌ఫారంపై పడివుంటాయి. వాటిని పట్టించుకునేవారు ఉండరు. ఈ విషయం పార్టింగ్ అంటే బాబులు ఆఫీసుకు చిరునామాదారులకు చేరవు. బాబులన్నింటినీ గుర్తించకుండా మూలపడేసే ప్రమాదం ఉంది.

వెంకటగిరి రైల్వే స్టేషన్‌లోని బాబులు ఏ రోజుకారోజు అందజేసే "స్పీడ్ పోస్ట్" విధానాన్ని ఇటీవలే ప్రవేశపెట్టారు. అన్ని విధాలా బాబులు ముందుగా చేరుకోవాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ విధానం పోస్టల్ శాఖ ప్రజలకు ఏ పని చేస్తే ఇబ్బంది కల్గకుండా ఉంటుందో ఆలోచించాలి.

## అరుంధతీయ యువతి అబార్షన్ ఆరోపణ

అని ఆరోపించి, ఆ మేరకు ప్రొఫెసర్ ని దిక్కరిస్తున్నట్లుంది ఈ ఆర్ ఎం ఎస్ మార్పు నిర్ణయమేమిటో గాని, దాని వల్ల నష్టపోయేది ఇప్పుడే నలభై వేల నుంచి 70 వేల నుంచి గూడూరు పౌరులు పంతులు ఫిర్యాదు.

### పొదలకూరు అరుంధతీయ యువతికి జరిగిన ఘోరం

పొదలకూరు ఆరోగ్య కేంద్రంలో ఒక ప్రసవ సమయంలో పిండాన్ని చిదిమి

## జిల్లా వార్తలు

వేసి చంపి ఆమ్మలో వదిలేసి చెంచు రిజర్వు నిరసనగా పెంచలమ్మ అనే యువతి ఆరోపిస్తున్నది. ఆమెకు ఐదవనెల గర్భం ఉంది. పరీక్షకోసం ఆమె ఆరోగ్యకేంద్రానికి వెళ్ళిందట. అక్కడ డాక్టర్ల పరీక్ష సమయంలో పిండాన్ని ఎగాదిగా కదిల్చిందని, కుట్లు వేసి కట్టిందని, ఇంటికి వెళ్లిన తర్వాత బిడ్డ పడిపోయిందని ఆ అబార్షన్ జరిగిందని పెంచలమ్మ ఆరోపణ.

ఇది నిజమైతే మాత్రం చాలా ఘోరమైన విషయం. అసలు గర్భవతిని ఇలాంటి పరీక్షలు చేయడమేమిటి! ఆమెకు వైద్యశాస్త్ర మేమి తెలుసునంటే డాక్టర్ ఎక్కడికి పోయారు?

## పెంచలయ్యకు 'రాళ్లపిచ్చి మంత్రి భయం?'

నట్లు కలెక్టరుగారు దీనిపై స్వయంగా విచారణ జరిపి ఇంతటి దారుణానికి పాల్ప

డిన ఆ ఉద్యోగినిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం.

పెంచలయ్య పనులకు జనార్దనరెడ్డి ప్రారంభోత్సవాలు

సూళ్ళూరుపేట ఎమ్మెల్యే శ్రీ పసల పెంచలయ్య ఈ ఆరేడు నెలలో తాను నియోజకవర్గంలో చేపట్టిన పనులన్నింటికీ వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ద్వారా శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయించారు. అలస్యమైతే రాళ్ళపిచ్చి

## కావలి కౌన్సిలర్ల కుమ్ములాట

మంత్రి ఎక్కడొచ్చి రాళ్ళు పాతేస్తాడో నన్న భయంతో కాబోలు పెంచలయ్య జనార్దనరెడ్డిని తీసుకొచ్చి తన నియోజకవర్గంలో గ్రామగ్రామం తిప్పి ఇక వేయడానికి రాళ్ళులేకుండా చేసేశారు.

11 తేదీ నాయుడుపేట జూనియర్ కాలేజి బాలుర హాస్టల్ భవనం శంకుస్థాపన రోసనూరు రాజుపాళెంలో 82 లక్షల గిరిజన కాలనీకి రిబ్బను కత్తిరింపు - ఈ కాలనీకి ఆరునెలల క్రితం జనార్దనరెడ్డిగారే శంకుస్థాపన చేశారు; తడలో ఎం.ఆర్.ఓ

## జవహర్ భారతి ప్రతిష్టను పెంచుతాడట!

ఆఫీసుకు రిబ్బను కత్తిరింపు; కాళంగినది లోకి అక్కడినుండి ఎగువ వర్షపు నీటిపారు దలకు కల్పించే చెక్ డ్యామ్ - గ్రామీణ నిర్మాణానికి శంకుస్థాపన - యూనివర్శిటీగా ఆ గ్రామస్థులు ఎందరికో మొరపెట్టుకున్న పథకమిది - యానాదులు... చేయించారు పెంచలయ్య; దొరవారిసత్రం మండలం తడలో కాళంగిపై కాజ్‌వే నిర్మాణం - పన్నెండు గ్రామాల ప్రజలకు రాకపోకల సౌకర్యం కల్పించే వంతెన ఇది; కలెక్టరుగారు పట్టుబట్టి, జెర్రం ద్వారా నిర్మాణం పూర్తి చేయించిన కాలువ మంచినీటి పథకం ప్రారంభం; సూళ్ళూరుపేట జాతీయ రహదారికి పునాదిరాయి; అన్నిటికంటే ముఖ్యమైనది నెల్లూరు జిల్లా రైతుల సదస్సు

ఇవీ పెంచలయ్య కార్యక్రమాలు. ఈ సభలన్నింటిలో కాంగ్రెస్, తెలుగుదేశం

—కొరవ 8 వ పేజీలో

## పేద దేశాలు ఆకలితో అల్లాడుతుంటే ధనిక దేశాలు పశువులకు ఉర్లగడ్డలు మేపుతున్నాయి!

# రసాయనిక ఎరువులు నిజంగా పైర్లకు అవసరమా?

మనం నివసించే భూగోళం వయసు 450 కోట్ల ఏళ్ళకాగా మానవుడు భూమిపై అవతరించి 60 లక్షల సంవత్సరాలు మాత్రమే గడిచింది. ఈకొద్ది కాలంలోనే తన మేధా సంపత్తితో పంచభూతాలపై తన ఆధిపత్యాన్ని సాధించటమేగాక సృష్టి పరమ రహస్యాన్ని ఛేదించటానికి కూడ ఉద్యుక్తుడైనాడు. తన విజ్ఞానంతో రోదసీ ఆ ఇంధన శాస్త్రాంతరాళలోనికి దూసుకుపోగలిగిన స్థాయికి ఎదిగాడు.

కాని కన్నతల్లిలాంటి పుడమితల్లిని సంరక్షించటానికి ఆరడుగు వెనుకాడలేదు సృష్టిలో తన భాగస్వామ్యాన్ని అది తీయగా, అజ్ఞానంగా తన స్వల్పకాలిక ప్రయోజనాల కోసం స్వల్ప ప్రకృతిని సర్వనాశనం చేసే కార్యక్రమానికి పూనుకున్నారు.

భూమిపై పుట్టిన మొదలు నేటిదాకా మానవుడు సుమారు మూడువేల వృక్షజాతులను తన ఆహార నిమిత్తం ఉపయోగించాడు. అందులో 150 జాతులను వ్యవసాయపరంగా ఎంతోకొంత వృద్ధిచేశాడు. కాని కలాన్తరంగా ఇప్పటికి ... రాబోతుంది వ్యవసాయానికి ఆధారపడటం అలవాటు చేసింది. ప్రస్తుత పరిస్థితి గమనిస్తే ఉష్ణమండలాలలోని ప్రజలు 69 వృక్షజాతులను, చలిదేశాలవారు కేవలం వరి గోధుమ బంగాళాదుంపలాంటి 25 జాతుల పంటలతోనే సరిపెట్టుకుంటున్నారు. కేవలం ఈ పాతిక జాతులే మానవ మనుగడకు ఆకలి దావులకు మధ్య అడ్డుగోడగా నిలిచి వున్నాయి. పెరిగే జనాభాకు తరిగే సహజ వనరులకు జరిగే నిరంతర పోరాటంలో అతిపల్చటి ఆ అడ్డుగోడ ఎంతోకాలం నిలువదు.

ప్రకృతి సిద్ధంగా మిగతా ఆహారపు పంటలన్నా పైన పేర్కొన్న పాతిక జాతులు శ్రేష్ఠమైనవేమీకావు. కాకపోతే వాటిమీద జరిగినంత పరిశోధన మిగతా వాటిపై జరగలేదు దానికి కారణం ఉష్ణదేశాలలోని శాస్త్రజ్ఞులు కూడా వారి పరిశోధనా పటిమనంతా చలిదేశాలవారి ఆహార అలవాట్లకు అనుగుణంగా మలచుకోవటమే.

శతాబ్దాల పరిశోధనా కేంద్రాలను నెలకొల్పుకోగలిగిన ఆర్థిక స్తోమత ఉష్ణదేశాలకు లేకపోగా ఆర్థిక స్థితితో పరిశోధన సాగించాలన్నా శక్తిమాత్రం ఆ దేశాల శాస్త్రజ్ఞులకు కొరవడటం విచారకరం. మాంసకృత్తులు సమృద్ధిగా వుండే "క్వినా" జాతిమొక్కను అతిప్రాచీన కాలంనుండి దక్షిణఅమెరికా ప్రజలు తమ ఆహారానికి ఉపయోగించారు. "ఇన్కా" నాగరికత విలసిల్లిన నాటినుండి మానవ జాతికి దాన్ని గురించి తెలుసు.

కాని స్పెయిన్ దేశస్థులు ఆ ప్రాంతాలను వలసరాజ్యాలుగా ఏర్పరచుకొని వారికి అలవాటయిన బార్లీ, గోధుమలను పండించటం మొదలుపెట్టి వారి పరిశోధనలంతా వాటిపైనే కేంద్రీకరించారు. ఫలితంగా ఈరోజు క్వినా పంట దాదాపు అదృశ్యమైపోయింది. వర్ధమాన దేశాలలో ప్రొటీన్ కొరత అన్నది ఒక తీవ్రమైన వ్యాధిగా మిగిలిపోయింది. వర్ధమానదేశాలలోని బిడ్డలలోపు పసిబిడ్డలలో సగం మందికి పైగా మాంసకృత్తుల కొరతవల్ల



సంక్రమించే "క్వాషియార్కర్" అన్న వ్యాధికి గురయి శరీరాభివృద్ధి పెరుగుదల కుంటుపడటం జ్ఞాపకశక్తి తరుగుదల, రోగ నిరోధక శక్తి లేకపోవటం తద్వారా అంటువ్యాధులకు తేలికగా బలికావటం జరుగుతోంది.

ప్రపంచం మొత్తంమీద ఏటా 29 కోట్ల టన్నుల బంగాళా దుంపలు పండుతున్నాయని అంచనా. వీటిలో చాలాభాగం చలిదేశాల్లో పశువుల దాణాగా ఉపయోగిస్తున్నారు. ఒక్క అమెరికాలోనే 3 కోట్ల టన్నుల బంగాళాదుంపలను పశువులకు మేపి వాటి మాంసాన్ని ఆహారంగా వాడటంవల్ల వృధా అయిపోతున్న ప్రొటీన్లు సాలుకు 8 కోట్ల 60 లక్షల టన్నులకి పరిపోతాయి.

పెరూ తీరంలో సాలుకు లభించే కోటి ఇరవై లక్షల టన్నుల చేపలు దక్షిణ అమెరికావాసుల మాంసకృత్తుల అవసరాలు పూర్తిగా తీర్చగలవు. కాని వాటినికోళ్ళకు పందులకు దాణాగా మార్చి ఆమెరికా యూరప్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

బ్రెజిల్ దేశంలో పెంచిన సోయా చిక్కుడు అమెరికాలో పశువులకు దాణాగా ఎగుమతిచేస్తున్నారు. మెక్సికో సెనెగల్ దేశాలు తమ దేశాల్లో పండిన కాయగూరలు అమెరికా యూరప్ దేశాలకు తరలిస్తున్నాయి.

దక్షిణ అమెరికా - ఉత్తర అమెరికాకు తూర్పు ఆసియా - యూరప్‌కు "పెరటి తోటలు" గా ఉపయోగపడుతున్నాయంటే అతిశయోక్తి కాదు.

అది అలా వుండగా 1955-65 దశకంలో అంతర్జాతీయంగా వర్ధమానదేశాల్లో ఆహారోత్పత్తులంటున్నా దానికి పంటల ఉత్పత్తి రెండింతలు పెరిగింది. అంతేగాక విదేశీ మారకద్రవ్యాన్ని సమకూర్చే పంటలకు ఎక్కువ ప్రోత్సాహం లభించటంవల్ల స్థానిక ప్రజల ఆకలి అవసరాలను నిర్లక్ష్యం చేయటం జరిగింది.

వర్ధమానదేశాలలోని పేదప్రజలకు సరియైన పోషకాహారం లభించే అవకాశం క్రమేపీ కనుమరుగౌతోంది

2000 సం॥ నాటికి వర్ధమాన దేశాల జనాభా 400 కోట్లనుమించవచ్చునిఅంచనా. వారి అవసరాలను తీర్చటానికి విస్తృతంగా వ్యవసాయభూములను విస్తరించే అవకాశం చాలాతక్కువ అందుబాటులోనున్న భూమి వంతా వ్యవసాయానికి ఉపయోగిస్తున్నారు. నేలకోత, నేలలో లవణాం శాతం ఎక్కువ కావటంలాంటి కారణాలవల్ల దిగుబడులు క్షీణిస్తున్నాయి. ఒకప్పుడు సారవంతమైన ప్రాంతాలుకూడా ఎడారులుగా మారిపోతున్నాయి. ఏటా లక్ష హెక్టేర్ల ... సహారా ఎడారి ఏటా పది కిలోమీటర్ల లెక్కన విస్తరిస్తోంది

భారతదేశంలో అతితక్కువ భూసారంగల భూములు 17 కోట్ల 60 లక్షల హెక్టార్లు వున్నట్లు అధికార అంచనా (మన దేశం మొత్తం భూభాగం 88 కోట్ల హెక్టార్లు మాత్రమే) సాలుకు 20 కోట్ల 50 లక్షల హెక్టార్లు అదనంగా బంజర్లవు తున్నట్లు అధికారులే ఒప్పుకుంటున్నారు.

ఆహారరంగంలో అధికోత్పత్తికి మనం చేసిన ప్రయత్నాలు పరిశీలిద్దాం.

1963-67 నాటికి అధికదిగుబడినిచ్చే వంగడాలు ప్రవేశించాయి. అనాడు మన వ్యవసాయ భూముల విస్తీర్ణం 18 కోట్ల 73 లక్షల హెక్టార్లు. ఆహారధాన్యాల

—కొరవ 10 పేజీలో

# నెల్లూరు వాయిచ్చట్లు

## విలాన్మకుడు

### శ్రీనివాసులు రెడ్డి

రోడ్లమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి 22 తేది నెల్లూరు వస్తున్నారు. ఆదయం సాయంత్రం వరకు సూళ్ళూరుపేటలో 'విజ్ఞపుల' స్వీకరిస్తారట; 23 తేది తుటుకూరు, వెల్లాయపాళెం వగైరా; 24 తేది నెల్లూరులో 'విజ్ఞప్తుల' స్వీకారం; 26 తేది గూడూరు, కోట వగైరా వగైరా; 28 తేది వరుసగాపాడు, వేగకరిల్లో తదితరాలు. ఆ సాయంత్రమే హైదరాబాదెక్స్‌ప్రెస్ ఎక్కుతారు.

### పెనుబల్లిలో సి. పి. ఎం. అరాచకం

గ్రామంలో రైతు కూలీలమధ్య సామరస్య వాతావరణాన్ని విచ్ఛిన్నంచేసి, పార్టీని బలపర్చుకొనే పొత్రికను సి. పి. ఎం. నాయకులు మరొకసారి బుచ్చి మండలం పెనుబల్లిలో ప్రయోగిస్తున్నారు. గ్రామంపై తమ పట్టు సడలుతున్నదన్న సందేహం కల్గిందో ఏమో గాని, అరాచకం సృష్టిస్తున్నారు.

పెనుబల్లిలో ఆరేడు సంవత్సరాలపైనుంచి సి పి ఎం కు మంచి పలుకుబడి వుంది. కూలీలంతా ఆ పార్టీ సభ్యులే. ఆ బలాన్ని చూసుకొని సి పి ఎం నాయకులు అంతకాలం రైతులను వర్కుసేల్లో పులులాగా ఆడించారు. కూలీవిషయంలో ఇది మరీ శృతిమించింది. సి పి ఎం వారు తమ జెండాను ఒకచోట ప్రతిష్ఠించారట. కూలీలు కావాలనుకునే రైతులు ఆ జెండా క్రిందనిలబడి తమవని ఏమైంది, ఎంత మంది కావాలసింది చెప్పాలట, సి పి ఎం సభ్యులు దాన్ని రికార్డుచేసి, సీనియారిటీ ప్రకారం తమకు నచ్చినంతమందిని మాత్రం రైతులతోటి పంపుతారట. కూలి రేటు నిర్ణయంకూడా వారిదే!

పెనుబల్లిని మరొక చైనా చేశామని మురిసిపోయినట్లున్నారు సి పి ఎం నాయకులు. అయితే ఈఆటలు ఎక్కువ కాలం సాగలేదు. ఒకరైతు నారువేతకు ఇరవై మంది కావాలంటే అఖరి నిముషంలో పది మందే వచ్చేవారట. పెరికిపెట్టిన నారంతా పాడైపోయేది. ఇటువంటి సమస్యలతో రైతులు ఈ పద్ధతిని వ్యతిరేకించి, ఇతర గ్రామాలనుంచి కూలీలను పిలవడానికి ప్రయత్నించారు; ఇంకొకప్రక్క, గ్రామంలోని గిరిజనులు కొందరు హరిజనులు సి పి ఎం తో విభేదించి స్వతంత్రంగా, రైతులకు అనుకూలంగా పనులకు పోవడం ప్రారంభించారట. దీతోపాటు సి పి ఎం సభ్యులైన వర్కుసేల్ పై అనేక ఆరోపణలు వచ్చినట్లున్నాయి. కోశ గార పదవిలో దగాలు జరిగాయి. ఇటీవల ఆర్ ఎస్ ఎస్ గ్రామంలోకి ప్రవేశించి రైతులను సమీకరించింది.

వీటన్నింటివల్లా గ్రామంలో తమ పట్టు జారిపోతున్నదనే భయంతో సి పి ఎం సభ్యులు దౌర్జన్యాలకు దిగారట. ఈసారి రైతులూ వారిని ఢీకొన్నారు. దానితో ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. అప్పటినుంచి ఇప్పుడు పరిస్థితి మామూలైనాయి. పోలీసులు గ్రామంలోనే కాపుకాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కోవూరు సి ఐ అంజనేయప్రసాద్, కావలి డి ఎస్ పి, ఆర్ డి ఓ వంటి అధికారులంతా ఇరుపక్షాలను శాంతిపరచేయడానికి పలురకాల ప్రయత్నాలు చేశారు.

మొన్న ఆగస్టు 10 తేది రెండు వర్గాలనుంచి ఐదేసిమందిని పిలిపించి — ఒకరితో ఒకరు జోక్యం చేసుకోకుండా రాజీ ఒప్పందం వ్రాయించి, సంతకాలు చేయించారుకూడా!

అయితే ఇది తమకు రాజకీయంగా దెబ్బ అనుకున్నారేమో, 18 తేది దాదాపు 200 మందితో గ్రామంపైకి దాడి జేసి, రైతుల ఇళ్ళపైబడి, రాళ్ళతోకొట్టి బీభత్సం సృష్టించారట. ఇప్పుడు గ్రామం ఉద్రిక్తంగావుంది ఏక్షణంలోనైనా ప్రేలే అగ్నిపర్వతం మాదిరివుంది. రెండువర్గాలవారు యుద్ధ సన్నద్ధులైవున్నారు. రిజర్వు పోలీసులు తిండి నీళ్ళు లేకుండామాడుతూ కాపలాకాస్తున్నారు వారికి తిండిపెట్టేవారుకూడా లేరట.

ఉన్నతాధికారులు, నాయకులు జోక్యం చేసుకొని ఈ అగ్నిపర్వతం బ్రద్దలు కాకముందే ఉద్రేకాలు చల్లార్చకూడదా!

### అమెరికా వెళ్ళిన నెల్లూరు విద్యార్థి

వి ఆర్ కాలేజి ఫిజిక్స్ లెక్చరర్ శ్రీ మన్నెమేల కోదండరామరెడ్డి కుమారుడు ఎం. దేవకుమారరెడ్డి (20) ఉన్నత విద్యాభ్యాసానికై 12 తేది అమెరికా వెళ్ళారు. దేవకుమార్ మొన్న మార్చిలోనే వరంగల్ రీజనల్ ఇంజనీరింగ్ కాలేజిలో డిస్టింక్షన్‌తో బిటెక్ పాసైనారు. వెంటనే ఆ యువకుడికి కొలరాడోలోని స్టేట్ యూనివర్సిటీలో ఎం ఎస్ సీటుతోపాటు, స్కాలర్‌షిప్‌కూడా లభించింది. దేవకుమార్ 10 తరగతివరకు నెల్లూరు స్వామిదాస్ ఇంగ్లీషు మీడియం స్కూలులో చదివారు; ఇంటర్, హైదరాబాద్‌లోని సెయింట్ అల్ఫన్స్ కాలేజిలో పూర్తిచేశారు. బిటెక్ లో అతడి సబ్జక్ట్ కంప్యూటర్లు.

దేవకుమార్ మన ఎమ్మెల్యే శ్రీ ఆనం వెంకటరెడ్డి మేనల్లుడు; ఆత్మకూరు రంగారెడ్డిగారి మనుమడు.

### వివేకా సంజాయిషీ

తెలుగుదేశం అసమ్మతివాదుడు శ్రీ ఆనం వివేకానందరెడ్డికి గండిపేట నుంచి సంజాయిషీ శ్రీముఖం అందింది. ఆసమ్మతీయుడైన ఎన్ టి ఆర్ కు వ్రాసిన లేఖ పత్రికలకు ఇచ్చి, తప్పులు మీకు లేకపోతే వేరేవరికైనా తప్పెప్పుడు తప్పు అని చెప్పమంటారేమిటని ఎదురు ప్రశ్న వేస్తున్నారు వివేక.

వివేకానందరెడ్డిని తొలగించడం కంటే తెలుగుదేశానికి మంచి పేరు పెట్టుకోవటం మేలని, పార్టీ ఆలోచిస్తున్నట్లు...

### మరణం

స్వర్గీయ పంగల్లు రంగారెడ్డి సతీమణి శ్రీమతి రేణుకమ్మ (68) 8 తేది రాత్రి నిద్రలోనే కన్నుమూసింది. రాత్రి భోంచేసి పడుకున్నారట; ఉదయం లేవలేదు. అదృష్టవశాత్తు సగం రంగారెడ్డి 1988 ఆగస్టు 1 తేదీన చనిపోయారు. వారి కుటుంబానికి మా సానుభూతి.

### నెల్లూరు బజారు

| | |
|---|---|
| మొలగొలుకు 9672 | 2100.00 |
| .. 9674 | 2800.00 |
| ఐ ఆర్ 20 | 1800.00 |
| సుర్నాలు | 1660.00 |
| మొలగొలుకు బియ్యం 10 కి | 300.00 |
| బంగారు సవర (8 గ్రా) | 2600.00 |
| వెండి (10 గ్రా) | 71.00 |





### కోవూరు సహకార పంచదార కర్మాగారము లి.

పోతిరెడ్డిపాళెం, కోవూరు మండలము, నెల్లూరు జిల్లా.

కె సి ఎస్ ఎఫ్/టెండరు/90-91, 16-8-1990 తేది

## టెండరు నోటీసు

1990-91 సీజనుకు ఫ్యాక్టరీకి దిగువ తెలిపిన వంటచెరకు సరఫరా చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి.

1 వంట చెరకు: 1) చింత కర్ర. 2) వేప కర్ర. 3) యూకలిప్టస్.

పై తెలిపిన వంటచెరకు సప్లయి చేయుటకు టెండరు వేయగోరువారు ది కోవూరు సహకార పంచదార కర్మాగారము లి. వారి వద్ద నుండి టెండరు షెడ్యూలును వ్యక్తిగతంగా గాని పోస్టుద్వారాగాని రూ. 20/- (అక్షరముల ఇరవై రూపాయలు) మాత్రమే చెల్లించి టెండరు షెడ్యూలును 31-8-90 తేది 3 గం॥ వరకు పొందవచ్చును.

పై టెండర్లను 7-9-90 తేది 3 గంటకు మేనేజింగ్ డైరెక్టరుగారికి చేరునట్లు పంపవలయును ఆ దినము సా॥ 4 గంటకు సంప్రదింపులకు హాజరు కావలయును తుది నిర్ణయము మేనేజింగ్ డైరెక్టరుగారిది.

-యస్. రామగంగిరెడ్డి

అజమాయిషీ సంఘాంకుడు.



### నెల్లూరు జిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల యూనియన్ లిమిటెడ్

(రిజిష్టరు నం. 3085 డి డి) నెల్లూరు.

లెటరు ఆర్ ఓ సి నం. 384/52/90 18-8-90 తేది

## కొటేషన్ నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా నెల్లూరు డైయిరీ వందరు ఈక్రింది పాలపదార్థములు కొనుగోలుచేయుటకు కొటేషన్లు పిలువబడుచున్నవి.

| | | |
|---|---|---|
| 1) క్రీమ్ (స్వీటు) 50% నెయ్యికారముతో మరియు | కెజి 1 టికి | రేటు రూ పై |
| 2) పులిసిన పాలనుండి తీసిన క్రీమ్ (50% కారము నెయ్యిలోపు) | కెజి 1 టికి | రేటు రూ పై |
| | | (రేటు విడివిడిగా) |

1) కొటేషన్లలో పాల్గొనదలంచువారు బయానా క్రింద పులిసిన పాలలో తీసిన క్రీముకు రూ 1000/-లు (అక్షరముల వెయ్యిరూపాయలు) మరియు స్వీటు క్రీముకు రూ 5000/- (అక్షరముల ఐదువేల రూపాయలు) డిమాండు డ్రాఫ్టు జనరల్ మేనేజరు, నెల్లూరు జిల్లా పాలఉత్పత్తిదారుల సహకార సమితి నెల్లూరువారి పేరిట తీసుకొని కొటేషనుకు జతపరచవలయును

2) కొటేషన్లు 30-8-90 తేది సా॥ 3 గం॥ వరకు స్వీకరించి, అదేరోజు 4 గం॥కు కొటేషనుదార్ల సమక్షములో తెరువబడును.

3) కొటేషనదారుడు కొనుగోలురేటు చేసిన ప్రకారము సరకు మొత్తమునకు ధైకము చెల్లించి సరకును వెంటనే తీసుకొనవలెయును. క్రీము ఎప్పటికప్పుడు కనీసం 8 రోజులలోపు తీసికొని వెళ్ళవలయును అట్లు తీసుకెళ్ళక క్రీము పాడైనయెడల దాని బాధ్యత కాంట్రాక్టరుదే. చెడిపోయిన క్రీము విలువ కాంట్రాక్టరు నుండి వసూలు చేయబడును.

4) ఈ కొటేషనుపై తుదినిర్ణయము జనరల్ మేనేజరు నెల్లూరు జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సమితి నెల్లూరువారిదే.

5) కొటేషన్లు ఏ కారణము చెప్పకనే తిరస్కరించుటకు గాని ఆమోదించుటకు జనరల్ మేనేజరుకు సర్వహక్కులు కలవు.

6) కొటేషను వచ్చినవారు వారి స్వంత ఖర్చులతో క్యానులలో సరకు పులిసిన పాలను తీసిన క్రీము మరియు స్వీట్ క్రీము తీసికొని పోవలయును

7) కొటేషను కాలపరిమితి అగ్రిమెంటు వ్రాసిన రోజునుండి (ఆరు) 6 నెలల వరకు వుండును

-జనరల్ మేనేజరు

## చెన్నారెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రన్నా కిందు ఢిల్లీ నాయకులతో వుంది. దానికి ఇది పురుడుపోసి కారణమాడిరి పని చేసింది.

చెన్నారెడ్డిగారు ఇప్పుడు ఇరకాటంలో పడిపోయారు. ఆగస్టు 16 తేది ఆయన మంత్రివర్గవి స్తరణ ఖరారు పెట్టారు. మంత్రులంతా ఏ సీ హైదరాబాదుకు రప్పించారు. ఆంతకుత్రితం నాలుగోజుల నుంచి ఢిల్లీలో కేంద్ర నాయకులతో మంతనాలు జరుపుతున్న ఎమ్మ్ శ్రీ హమీం 16 తేది నాటికి విస్తరణకు అనుమతి దొరకుతుందని గట్టిగాచెప్పడంతో ఆయవి ఏర్పాట్లు చేసుకున్నారు. ఉదోగా ఢిల్లీ క్రానికల్ జాబు ప్రేరింది. అంతా గందరగోళమైపోయింది.

ఇది అసమ్మతివాదులకు అనుకోని అనుకూల పరిణామం. చెన్నారెడ్డి ఢిల్లీలో జరిపిన లాబీయింగ్‌వల్ల, డాక్టర్ రాజశేఖరరెడ్డిని కేంద్ర పరిశీలకుడు శ్రీ హెచ్. కె ఎల్. భగత్ ఇటీవలే పిలిపించి, కృష్ణ మిగులజలాలపై చెన్నారెడ్డి నిర్ణయానికి వ్యతిరేకంగా ఉద్యమం నడుపుతామని చేసిన ప్రకటనపై వివరణ కోరారట. రాయలసీమలో అత్యంత సున్నిత ప్రజా సమస్య అయిన నీటిసంపదపై అటువంటి ప్రకటన చేయకుంటే తనపై ప్రజలలో లేనిపోని అనుమానాలు తలెత్తుతాయని డాక్టర్ రాజశేఖరరెడ్డి, భగత్‌కు వివరించవలసివచ్చిందట. ఈ పరిణామంతో ఢిల్లీలో చెన్నారెడ్డిదే పైచేయిగా వుందన్న అంచనా అసమ్మతీయులలో కన్పిస్తుంది. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది.

చెన్నారెడ్డిగారు ఈపరిస్థితిని ఏవిధంగా ఎదుర్కోబోతున్నారన్నదిప్రశ్న. ఆయన ఇప్పటికిప్పుడు తాననుకున్నరీతిలో మంత్రివర్గంలో మార్పులు చేయలేరన్నది స్పష్టం. పనిభారం తగ్గించుకోవడానికి కొత్త మంత్రులను నియమించుకోవలసిందేతప్ప—తన కంటికి నలుసులాగా కన్పిస్తున్న మంత్రులను వదిలించుకొనేందుకు వీలయ్యేట్టులేదు.

అధిష్ఠానవర్గం సలహాను పెడచెవిన పెట్టలేని తనకున్న 'తిరుగుబాటు' ప్రవర్తనకు సరియైన తీర్పు దొరకకుండా, సర్దుకుపోయి పాలించగలిగే ప్రభుత్వమనగా రాను రాను సమస్య ప్రస్తుతం తేలిపోతుంది. ప్రతిరోజూ ఏ రాజకీయ ఎదుర్కోవలసి వస్తుంది. ఈ సంకట స్థితినుంచి బయట పడటంలోనే చెన్నారెడ్డిగారిరాజకీయ చతురత వెల్లడికావాలి.

రాజీవ్‌గాంధీ గత రెండుమూడునెలలనుండి స్థా ఇబ్బందితో బాధపడుతున్నారు. ఏపిటక్స్ చేపరిపీ కంపకంలేదు. ఆయనకు స్వస్థత చేకూరి, నిత్యవ్యవహారాలు చూచేవరకు ఈ చిక్కునుండి విడివడదు.

ఇదిట్లావుండగా శ్రీ శివశంకర్, శ్రీ జలగం వెంగళరావులుకూడా ఢిల్లీలో చెన్నారెడ్డి వ్యతిరేక ప్రచారం ప్రారంభించారు. అసమ్మతివాదులకు ఇది అదనపు బలందేకూర్చే విషయం. అయితే వారింత ఎంత పెరిగినా చెన్నారెడ్డిని సమీప భవిష్యత్తులో ముఖ్యమంత్రి పదవి నుండి దింపే ప్రయత్నాలను అధిష్ఠానవర్గం అనుమతించదన్నది వాస్తవం.

చెన్నారెడ్డిగారి పదవి నిలబెట్టడానికి కాని పదవినుండి తొలగించడానికి కాని ఆధిష్ఠానవర్గమే శరణ్యం.

★

## మెడికల్ కాలేజీ

(మొదటిపేజీ తరువాయి)

ఆయన పన్నెండుకోట్లు ఖర్చయినా వెనుకాడక తన తండ్రి జ్ఞాపకార్థం నెల్లూరు రాయలసీమ జిల్లాల వరిదానికోసం, వైద్యావసరాలను తీర్చేవిధంగా ఈ కాంప్లెక్సుకు రూపకల్పన చేస్తామని చెప్పారట.

ఈ వాగ్దానాన్ని తమతో అరవకాలోకి తీసుకెళ్ళి శ్రీ జనార్ధనరెడ్డి ఇండియాకు తిరిగిరాగానే సంబంధిత అధికారులు, సిబ్బంది, ముఖ్యులతో చర్చలు జరిపి, అనుమతి సాధించాడు. దాదాపు తన స్థాయిలో దీని విషయమై నిర్ణయం జరిగేట్లు చూశారాయన.

ఫలితంగా ఈ విద్యా సంవత్సరం నుండే నెల్లూరులో డెంటల్ కాలేజిని ప్రారంభించి, మెడికల్ కాలేజికి నాంది ప్రస్తావన చేయబోతున్నారు. తరువాత కాలేజి అభివృద్ధి చేస్తారు.

శ్రీ స్వామినాథరెడ్డి నెల్లూరు అల్లుడు. డాక్టర్ ప్రమీలాదేవి ఆయన సతీమణి. దాదా అమెరికాలోనే పేరొన్నికగన్న డాక్టరులట

★

# కౌబాయ్‌సు మరపించిన చిరంజీవి
# కొదమసింహం

ఇదివరకే ఈ చిత్రంలో తెలుగుమాట్లాడు తున్నారు. తెలుగులో పాటలు పాడు తున్నారు. నటీనటుల్లో తెలుగు ముఖాలు కనబడుతున్నాయి.

ఈ చిత్రం చూసిన తర్వాత ఇలాంటి ప్రశ్నలు కొన్ని ఎదురవుతాయి. వాటికి కారణం లేకపోలేదు. హాలీవుడ్ లో అంగ్లంలో తయారయ్యే కౌబాయ్ చిత్రాల వాతావరణం ఈ చిత్రంలో పూర్తిగా కనిపించడమే దీనికికారణం. కౌబాయ్ చిత్రాలలో లాగా కొండల్లో, కోనల్లో, విస్తృతమైన దారు, ఆ పిడుగు, ఆ డాట్లు, ఆ బార్లు, దాగిలాలు తప్పుకోవటాలు, పేకాటలు, పిస్టలుపేలటాలు, జంప్తిగ గుర్రాలు, గుర్రం మీద వాయువేగంతో పరుగులు, విరోధులతో పైటింగులు ఈ చిత్రంలో బాగా కనిపిస్తాయి. ముఖ్యంగా ఇందులో హీరో పాత్ర కౌబాయ్ పాత్ర కావటం. వెత్తిన హేట్, నోట్లో చారుట్ట, కొద్దిగా ఎదిగిన గడ్డం, మెడచుట్టూ ఎర్రనిగుడ్డ, నడుం చుట్టూ బుల్లెట్ల బెల్టు. రెండు ప్రక్కలా తొడలపైన పిస్టల్సు, మోకాళ్ళదాకా తొడిగిన గడ్డిబూట్లు. రెండుచేతులతో అరసెకండుకు తుపాకులు పేల్చగల నైపుణ్యంతో ఈ పాత్ర అచ్చం కౌబాయ్ పాత్రకు అచ్చుగుద్దినట్లు సరిపోతుంది.

ఈ కారణాంవల్ల "కొదమసింహం" చిత్రం హాలీవుడ్ కౌబాయ్ చిత్రంలా వుంది అని సునాయాసంగా అనెయ్యవచ్చు. కాని అసి కౌబాయ్ చిత్రాలను తలదన్నేదిగా వుందనిచెప్పడం సహజంగా వుంటుంది.

ఇందులో చిరంజీవి పోషించిన భరత్ అనే కౌబాయ్‌పాత్ర వేషధారణలోను, నడకలోను వాకిచూపుల్లోను పైటింగులలోను, అల్లెట్లు పేల్చటంలోను, గుర్రపుపరుగుల లోను హాలీవుడ్ కౌబాయ్‌ను అధిగమించింది. ఈ విజయమందుకి కారణం ఆ పాత్రను పోషించిన చిరంజీవి నటనా ప్రతిభ అని చెప్పకతప్పదు. చిత్రానికంతా ప్రత్యేక ఆకర్షణగా ఆ పాత్రను తీర్చిదిద్దాడు చిరంజీవి. తెలుగు కౌబాయ్, ఇంగ్లీషు కౌబాయ్ కంటే ఒక అడుగు పైచేయి అని నిరూపించాడు చిరంజీవి.

తెలుగుదర్శకుడైన కె. మురళీమోహనరావు ఇంగ్లీషు కౌబాయ్ చిత్రాలస్థాయిని మించి ఈ చిత్రాన్ని నిర్మించినందుకు అతన్ని ప్రశంసించాలి.

**చిత్ర సమీక్ష**
**గిద్దలూరు గోపాలరావు**

లొకేషన్సు ఎన్నుకోవటంలోనూ దర్శకుని తెలివితేటలు కనిపిస్తాయి. ఆ కొండలు, అరణ్యాలు, నదులు, జలపాతాలు, ఉదయపూర్, జయపూర్ ప్రాంతాల్లోని రాజసౌధాలు, రాజస్థాన్‌లోని ఇసుక ఎడారు లను చిత్రంలో గొప్పగా ఉపయోగించుకున్నాడు దర్శకుడు. వీటన్నిటినీ వివిధ భంగిమల్లో ఆకర్షణీయంగా తన కెమెరాతో చూపించాడు కె. యస్. హరి.

చిత్రం ఎత్తుగడే ప్రేక్షకులను ఆకర్షిస్తుంది. ఆ పట్టుతోనే చివరవరకు సాగిపోతుంది. ఒక ఘరానా హంతకుడ్ని కౌబాయ్ భరత్ చంపి అతని శవాన్ని ప్రభుత్వానికి అప్పగించి బహుమతి పొందటమే చిత్రం ప్రారంభంలోని సన్నివేశం. ఈ సన్నివేశంలో భరత్ పాత్రలో చిరంజీవి చూపిన తీరు, తలమీది హేట్ స్టయిల్, రెండు పిస్టళ్ళను రెండుచేతుల్లో గిరగిరా తిప్పిన స్పీడు, బొరా చిరంజీవితో నేస్తం చేస్తాయి. ఆ తర్వాత తన పెంపుడు తండ్రిద్వారా తన జీవిత రహస్యం తెలుసుకున్న భరత్ తన తల్లి తండ్రుల ఆచూకీ కోసం అన్వేషిస్తూ, ఫిన్లాండ్‌‌ల్లో ఘోరమైన అనుభవాలు దాటుతూ అన్నింటినీ సహించి ఎన్నో సాహసాలుచేసి, చివరకు తల్లి తండ్రులను కలుస్తారు. ఇందులో కోహినూరు వజ్రం, నెమలి సింహాసనానికి సంబంధించిన ఒక కథ వుంది. వీటిని భరత్ తండ్రి ధర్మతేజ (సత్యనారాయణ) అపహరించి అదృశ్యమయ్యాడని అర్జాదు సంస్థానం అతనిపై నిందమోపుతుంది. అది నిజంకాదని భరత్ రుజువుచేస్తూ, కోహినూరు వజ్రాన్ని, నెమలిసింహాసనాన్ని, ధర్మతేజను, అసలు దొంగ (మోహన్‌బాబు) అర్జాదు సంస్థానంవారి ముందు హాజరు పరుస్తాడు. భరత్ కొదమసింహంగా కీర్తికెక్కుతాడు.

భరత్, తన తల్లిని కలుసుకున్న సన్నివేశాలు, కోహినూరు వజ్రాన్ని, నెమలి సింహాసనాన్ని సాధించి తెచ్చిన సాహస

—తరువాత 9 పేజీలో

"ధర్మ" లో రాధ

# డిష్‌యాంటెన్నాల దాడితో
# పరిశ్రమ విలవిలలాడుతూంది!

రాయితీల ప్రభావంతో తయారయ్యే చిత్రాల నిర్మాణసంఖ్య అంతకంతకు పెరుగుతోనేవుంది. మంచి చిత్రాలతోపాటు నాసిరకం చిత్రాలుకూడా ప్రారంభమవుతున్నాయి. ఎందరో కొత్త నిర్మాతలు రంగంలోకి దిగుతున్నారు. మరోవంక మద్రాసులో డబ్బింగ్ చిత్రాలు పుంఖానుపుంఖాలుగా తయారవుతున్నాయి. ఈ డబ్బింగ్ చిత్రాలకు, ఆంధ్రప్రదేశ్ వెలుపల తయారయ్యే చిత్రాలకు ఏకాంతం అదనంగా వినోదపు పన్ను పెంచాలన్న ప్రతిపాదనను విరమించవలసిందిగా ఎగ్జిబిటర్లు, పంపిణీదారులు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. దొంగ ప్రింట్లు, వీడియో కేసెట్లు, డిష్ యాంటినాల బెడద మరోప్రక్క. ఈ అక్రమ వ్యాపారాల్ని ప్రభుత్వం అరికట్టలేకపోతోంది. ఇలా తెలుగు చిత్ర పరిశ్రమ అయోమయావస్థలో వుందిప్పుడు.

## చిత్రాలపై ఆగ్రహం

మన చిత్రాలలో హాస్యంపేరిట నటీనటులచేత మాటలు పలికిస్తారు. హాస్యంకోసం కొన్నికులాలవారిని కించపరిచే సన్నివేశాలు చొప్పిస్తారు. కాని తమిళ, కర్ణాటక, మలయాళ రాష్ట్రాలలో అలా కించపరిచే సన్నివేశాలను తిప్పికొడతారు. ఇటీవల తమిళనాడులో బ్రాహ్మణులను న్యూనపరిచే సంఘటనలు ఓ చిత్రంలో వున్నందుకు బ్రాహ్మణ సమాజంవారు పెద్ద ఆందోళనను లేవదీసి, ఆ చిత్రాన్ని నిషేధించేలా చూశారు. అలాగే బ్రాహ్మణులను వేళాకోళం చేస్తూరూపొందిన "పూజారి కృష్ణ" అనే కన్నడచిత్రం బెంగళూరు దూరదర్శన్‌లో ప్రదర్శింపబడినందుకు ఆ కేంద్రం స్టేషన్ డైరెక్టర్ శ్రీమతి రుక్మిణీ డిసెంబర్ 31 న 7.30 సమయానికి ప్రసారమయ్యే వార్తల ముందు క్షమాపణ చెప్పేవరకు ఆందోళనకారులు విశ్రమించలేదు. కర్ణాటక మాజీముఖ్యమంత్రి బెంగళూరు నాయకుడు రామకృష్ణ హెగ్డే, మరో మాజీ ముఖ్యమంత్రి, పార్లమెంట్ సభ్యుడు గుండూరావుతోపాటు బ్రాహ్మణులు అసంఖ్యాకంగా బెంగళూరు దూరదర్శన్ కేంద్రం ఎదుట నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. కేరళలో కల్లుగీత మీద పనిచేసే ఓ వ్యక్తిని వెకిలిగా చిత్రించినందుకు జరిగిన గొడవ ఇంతా అంతా కాదు. "స్వాతంత్ర్యపురం దొంగలు" చిత్రం ప్రైకిలకు రావటం అడ్డుకొంటూ చెప్పిన అక్కడి యువజన సమాఖ్యవారు ఇప్పుడు అంగీకరించారట. రచనా కానికి మొదట అంతగా హంగామా చేయటం ఎందుకు?

**మద్రాసు**
**సినిమా వార్తలు**

## శరత్‌బాబు వివాహం

రమాప్రభ నుంచి విడిపోయిన శరత్‌బాబు తమిళనటుడు నంబియార్ అమ్మాయి కూతుర్ని వివాహమాడి, హనీమూన్‌కు అమెరికాకు వెళ్ళొచ్చారుకూడా. అందువల్లే శరత్‌బాబు ఇటీవల ఎక్కువ చిత్రాల్లో నటించడంలేదు.

## "ఇంట్లోపిల్లి-వీధిలోపులి"

ఆఫీసులో పులిలా అందరినీ బెదరగొడుతూ, ఇంట్లో భార్య ముందు పిల్లిలా గజగజవణికే పాత్రలో రాజేంద్రప్రసాద్

—తరువాత 9 వ పేజీలో

# బంద్ ల భాగోతం
# బయటపెట్టే 'భారతబంద్'

ఇటీవలం తరహాలోకో, రైలరోకో సర్వసాధారణమైపోయాయి. ఇలాంటి బంద్‌ల వల్ల ప్రజాజీవితం ఎలా స్తంభించిపోతుందో రాజకీయ నాయకులు తమ స్వార్థంకోసం ప్రజాజీవితాలతో ఎలా ఆడుకుంటున్నారో తెలియజెప్పే ఈ చిత్రం కోడి రామకృష్ణ దర్శకత్వంలో తయారవుతోంది. వినోద్ కుమార్, రఘు, రమ సురారాణి, రామిరెడ్డి, కోటా రాఘవరావు, ప్రమోద్ చంద్ర వర్తి, బాలామోహనవటిస్తున్నారు. ఇంత వరకు చిత్రాలకు పాటలురాసే వొన్నవిత్తుం తొలిసారిగా ఈ చిత్రానికి మాటలు రాస్తున్నారు. ఇలాంటి చిత్రాలవల్ల స్వార్థపరులైన నాయకులలో మార్పు వస్తుందా? చూద్దాం!

## రాధ స్టూడియో

తిరువనంతపురం దగ్గర నాగర్‌కోయిల్‌లో నటి రాధ సుమారు 40 ఎకరాల స్థలంలో ఒక స్టూడియోను నిర్మిస్తోంది. ఇటీవల తమె స్టూడియోయూ అవుతోంది. ఛాన్సులు తగ్గితే, స్టూడియో నిర్వహణతో కాలంగడపవచ్చు.

# శివారెడ్డి పద్యాలు

**అగస్టు 15**

ఆహా! స్వాతంత్ర్యము అగష్టు పదిహేను
[illegible]
[illegible]
[illegible]!

[illegible]
[illegible]
గాంధీ నెహ్రూ తిలకుగార్ల పోరాటమ్మె
[illegible] స్వాతంత్ర్యం!

[illegible]
[illegible]
[illegible]
[illegible]!

**వి. పి. సింగు**

వి పి సింగు [illegible]
[illegible]
[illegible]
[illegible]!

[illegible]
[illegible]
[illegible]
[illegible]!

[illegible]
[illegible]
[illegible]
[illegible]!

**అన్ని జాతులలోకెల్ల**

అన్ని జాతులలోకెల్ల [illegible], ప్రేమ
[illegible]
[illegible]
[illegible]!

**పాహిత్యసదస్సు**

[illegible]
[illegible]
[illegible]
గోసుకొంది! [illegible]!

[illegible]
[illegible]
[illegible]
[illegible]!

**డాక్టరు గోపాలరెడ్డి**

అమెరికాకు [illegible]
[illegible]!
[illegible] గోపాల్‌రెడ్డి
[illegible] కవికి!

**పెళ్ళిళ్ళు**

[illegible]
[illegible]
[illegible]
[illegible]!

**శివకుమార్-శరణ్య**

రాత్రిపూట పెళ్ళి [illegible]
శివకుమారు పెళ్ళి [illegible]
[illegible]
పెళ్ళికైన, దాన్ని [illegible].

## జిల్లావార్తలు

(4 వ పేజి తరువాయి)

[illegible] జిల్లా నాయకులందరూ [illegible] విశేషం.

**కావలి మునిసిపాలిటీలో కౌన్సిలర్ల కుమ్ములాట**

కావలి మున్సిపాలిటీలో కౌన్సిలర్ల ప్రవ[illegible] తెలియడం లేదు [illegible] లేదు; [illegible] తెలియడం లేదు [illegible] కాంట్రాక్టరు [illegible] ఏమైనా [illegible] నిర్వహిస్తారు [illegible] రోజులుగా [illegible] ఎవరికీ తెలియదు.

[illegible] లో రాజకీయం [illegible] కాంట్రాక్టరు [illegible] ఎవరైతే [illegible]

మే నెల 31 తేదీ జరిగిన కౌన్సిల్ సమావేశంలో [illegible] కాంట్రాక్టరు [illegible] కాంగ్రెస్ కౌన్సిలర్ [illegible] ఫ్లోర్ లీడర్ [illegible] విన్పించుకున్నట్లులేదు [illegible] ఫ్లోర్ లీడర్ [illegible] బెంచీలు [illegible] అధికార్లపై [illegible] ఫర్నిచర్ [illegible] కౌన్సిల్ హాలును [illegible].

వీరి ప్రవర్తన చూసి [illegible], వారు తమ ఓట్లతో గెల్చినవారేనని గుర్తు తెచ్చుకొని సిగ్గుపడని కావలి పౌరుడులేడు.

**జవహర్ భారతి ప్రిన్సిపల్ విజ్ఞప్తి**

కావలి జవహర్‌భారతికి [illegible] ప్రతిష్టను పునరుద్ధరించను అందరూ సహకరించాలని, జూనియర్ కాలేజీ విభాగం ప్రిన్సిపల్ శ్రీ ఎస్. నరసింహారావు కోరారు. [illegible] లేకుండా [illegible] కాలేజీని నిర్వహిస్తానని; అదే సమయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు [illegible] లేకుండా వుండాలని ఆయన విజ్ఞప్తిచేశారు. కాలేజీలో త్వరలో [illegible]. రాత్రిపూట కాలేజీ లెక్చరర్లచేతనే కోచింగ్‌క్లాసులు ఏర్పాటుచేస్తున్నామని తెల్పారాయన.

[illegible] ప్రకటన, [illegible] జవహర్ భారతిలో మామూలై పోయింది. కొత్త ప్రిన్సిపల్ గారైనా ఆ అనవాయితీని బ్రేక్ చేయగల్గితే మంచిదే!

**గూడూరులో పాఠ్యపుస్తకాల కొరత**

గూడూరుటౌన్‌లో పిల్లల టెక్స్ట్‌బుక్స్‌కు తీవ్రమైన కొరత ఏర్పడివుంది. స్కూళ్ళు తెరిచి రెండు నెలలు దాటినా ఇంకా అన్ని పాఠ్యపుస్తకాలు [illegible] రాలేదు. టౌన్‌లోవారికంటే, పల్లెలనుండివచ్చేవారికి ఇంకా ఎక్కువ ఇబ్బందిగా వుంది.

డి ఇ ఓ గారు ఈ విషయం గమనించరా!

**తిమ్మారెడ్డివాగు గుడికమిటీ**

చిల్లకూరు మండలం [illegible] గ్రామములోని తిమ్మారెడ్డి వాగులోని శ్రీ కస్తూరయ్యస్వామి దేవాలయానికి నూతన ధర్మకర్తలమండలి ఎంపికైంది. అధ్యక్షుడుగా శ్రీ దేవారెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఉపాధ్యక్షుడుగా శ్రీ [illegible] గోపాలరెడ్డి, కోశాధికారిగా శ్రీ [illegible] కార్యవర్గ సభ్యులుగా శ్రీ దేవారెడ్డి [illegible], పిట్ల మస్తానయ్య, [illegible] కస్తూరయ్య, [illegible] కస్తూరయ్య [illegible].

**గూడూరు సొసైటి ఎన్నికలు**

గూడూరులోని జిల్లాపరిషత్ [illegible] సొసైటి ఎన్నికలు ఇటీవలే జరిగాయి. అధ్యక్షుడుగ శ్రీ [illegible] ప్రెసిడెంట్ డైరెక్టర్లుగా శ్రీ [illegible] గోపాలరెడ్డి, వి. [illegible] రెడ్డి [illegible] రాజేశ్వరమ్మ [illegible] తాము [illegible] కార్యదర్శిగా శ్రీ [illegible] రెడ్డి ఎన్నికైనారు. [illegible] ఉపాధ్యాయ [illegible] అధ్యక్షులు [illegible] కార్యదర్శిగా [illegible] ఎన్నికైనారు.

## రైతులోకం

(4వ పేజి తరువాయి)

ఉత్పత్తి 7 కోట్ల 43 లక్షల టన్నులు 86.87 నాటికి భూమి విస్తీర్ణం 14 కోట్ల హెక్టార్లకు పెరిగింది. ఆహార ధాన్యాల ఉత్పత్తి 14 కోట్ల 40 లక్షల టన్నులకు చేరుకుంది [14 కోట్ల హెక్టార్లలో 13 కోట్ల 60 లక్షల హెక్టార్లు మాత్రమే ఆహారపు పంటకు వినియోగింపబడ్డాయి]

రసాయనిక ఎరువులవాడకం వివరాలు: 51.52 లో హెక్టారుకు అరకేజీగా 86.87 లో హెక్టారుకు ఏను కేజీలకు పెరిగింది. అంటే సాలుకు హెక్టారుకు అరకేజీ చొప్పున పెరిగిందన్నమాట.

ప్రస్తుతం రసాయనిక ఎరువుల వినియోగం హెక్టారుకు 57 కేజీలుగా వుంది (అఖిలభారత సరాసరి) ఇరిగేషన్ సౌకర్యాలు గల భూముల్లో 150 కేజీలకు పైగా వాడుతున్నారు అంటే ఇరవై రెట్లకు పైగా రసాయనిక ఎరువుల వినియోగం పెరిగింది.

85-86 సంవత్సరానికి ఖరీ, రబ్బీ, [illegible] ఇరిగేషన్ సౌకర్యాలు కలిగిన భూములు 2 కోట్ల 68 లక్షల హెక్టేర్లుగా [illegible] ఇరిగేషన్ క్రింద 8 కోట్ల 65 లక్షల హెక్టార్లు వున్నట్లు అధికారవర్గాల అంచనా. ఆదేశాలలో అధికదిగుబడినిచ్చే వంగడాలను వాడే భూములు 5 కోట్ల 54 లక్షల హెక్టార్లు. అధికదిగుబడినిచ్చే వంగడాల నుపయోగించే భూములన్నిటికీ దాదాపు ఇరిగేషన్ సౌకర్యం దాదాపు వుందన్నమాట

అధిక దిగుబడినిచ్చే వంగడాలు పండించే భూముల వివరాలు ఇలావున్నాయి.

| | |
|---|---|
| వరి | 2 కోట్ల 84 లక్షల హెక్టార్లు |
| గోధుమ | 1 కోటి 90 లక్షల హెక్టార్లు |
| జొన్న | 60 లక్షల హెక్టార్లు |
| సజ్జ | 50 లక్షల హెక్టార్లు |
| మొక్కజొన్న | 18 లక్షల హెక్టార్లు |

మెట్టపంటమాట ఏలా వున్నా వరి, గోధుమ పంటలు మొత్తం 4 కోట్ల 24 లక్షల హెక్టార్లలో అత్యధికభాగం ఇరిగేషన్ సౌకర్యాలు పొందుతున్నవేనని చెప్పవచ్చు.

దేశం మొత్తంమీద ఇరిగేషన్ సౌకర్యం వరిసాగుచేసే భూములలో 48 శాతం, గోధుమలకు 74 శాతం, అన్ని ఆహార ధాన్యాలను కలుపుకొని 31.5 శాతం మాత్రమే వుండగా చెరుకు పండించే భూములలో దాదాపు నూరుశాతం (తమిళనాడు, పాండిచేరి, గోవా రాష్ట్రాలలో నూటికి నూరు, కర్నాటకలో 99.4, ఆంధ్రప్రదేశ్‌లో 95.8, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో 98, పంజాబ్ హర్యానాలలో 91 శాతంగా వున్నాయి), అలాగే ప్రత్తి సాగుచేసే భూములలో నూటికి 35 శాతం భూములకు ఇరిగేషన్‌సౌకర్యాలువున్నాయి.

ఇరిగేషన్ సౌకర్యాలవల్ల ఎక్కువగా లాభపడుతున్నది ఏ పంటలో దీనిద్వారా విశదమౌతుంది.

నర్మదాసాగర్, సర్దార్‌సాగర్ వంటి భారీ ప్రాజెక్టులు ఆహారోత్పత్తిని పెంచి పేదప్రజల ఆకలి తీరుస్తామనటం కేవలం మభ్యపెట్టడమే ఆ అదనపు ఇరిగేషన్ సౌకర్యాలను వాణిజ్యపంటలకే అత్యధికంగా వుపయోగపడతాయని భయపడడానికి గతచరిత్రే సాక్ష్యం.

దేశంలో వాడుతున్న రసాయన ఎరువులలో 43 శాతం (రబీ ఖరీఫ్ కలిపి) వరి పంటకు 24 శాతం గోధుమపంటకు వాడుతున్నారు. [illegible] 1 లక్ష 28 వేల టన్నుల క్రిమిసంహారక మందులను పై పంటలకే వుపయోగిస్తున్నారు.

హైబ్రిడ్ వంగడాలు ఇరిగేషన్ సౌకర్యాలు రసాయనిక ఎరువులు క్రిమిసంహారక మందులు. ఇవన్నీ కూడ వరి గోధుమ లాంటి పైర్లకే ముఖ్యంగా కేంద్రీకృతమై వున్నాయి.

వరి హైబ్రిడ్ వంగడాల చరిత్రను పరిశీలిద్దాం.

1960 లో ఏర్పాటయిన అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ 1964 లో ఐ ఆర్ 8 ను రూపొందించింది. దాన్ని ఆ రోజుల్లో ఒక అద్భుత సృష్టిగా, మానవాళి క్షుద్బాధను తీర్చటానికి శాస్త్రజ్ఞులు ప్రసాదించిన ఏకైకవరంగా అభివర్ణించారు, తమిళనాడులో ఒకరైతు తన బిడ్డకు 'IR 8' అని నామకరణంకూడ చేశాడట. అయితే శాస్త్రజ్ఞుల సంతోషం ఎక్కువకాలం నిలువలేదు 1969లో తుంగ్రోవ్యాధితో ఐ ఆర్ 8 కు విధ్వంసం జరిగింది. దానిస్థానంలో వచ్చిన ఐ ఆర్ 20 మరోనాలుగేళ్ళలో బ్రౌన్ ప్లాంట్ హాపర్ అనే కీటకానికి బలి అయింది '73 లో అవతరించిన ఐ ఆర్. 26, 76లోమరోసరికొత్త కీటకజాతిపాలయింది. ఆ తర్వాత ఐ ఆర్ 36 ఇంకో నాలుగేళ్ళు రాజ్యమేలి ఐ ఆర్ 56 కు దారిచ్చింది '84లో ఐ ఆర్ 64, 88 లో ఐ ఆర్ 72 రకాలు రూపొందాయి ఇంకా రూపాంతరాలు చెందుతున్నాయి

ఏ హైబ్రిడ్ జాతి వంగడమైనా నాలుగైదేళ్లను మించి మనలేక పోవటం గమనార్హం.

ఈ లోగా క్రిమికీటకాదులు జన్యుపరంగా "అభివృద్ధి" చెంది సరికొత్త వంగడాలను సమూలంగా తుడిచిపెట్టడానికి తగినంత "శాస్త్రపరిజ్ఞానం" సంపాదిస్తున్నాయి — ఏ అంతర్జాతీయ ఆర్థిక సహకారం లేకుండానే.

(సశేషం)

## పంచాంగం

**వినాయకచతుర్థి**

24 తేది శుక్రవారం వినాయకచతుర్థి పర్వదినము.

21 తేది నుండి భాద్రపదమాసము. సూర్యుడు కన్యారాశిలో లేనందున భాద్రపద మాసము శూన్యమాసముకాదు గృహ సంబంధమైన శుభకార్యములుతప్ప, మిగిలిన శుభకార్యములు జరుపుకొనవచ్చును

**అగస్టు తిథులు**

శ్రావణమాసం
18 శని త్రయోదశి రా 8.43 గం. వ
19 ఆది చతుర్దశి రా 7.10 గం. వ
20 సోమ అమావాస్య రా 6.00 గం. వ.
భాద్రపదమాసం.
21 మంగళ పాడ్యమి సా 5.10 గం.వ.
22 బుధ విదియ సా 4.50 గం. వ.
23 గురు తదియ సా 5.00 గం. వ
24 శుక్ర చతుర్థి సా 5.46 గం. వ.
—స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.

## పినాకినీతీరం

(2 వ పేజీ తరువాత)

మంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డిగారు వర్ణించిన అక్కడి విశేషాలనుగూర్చి వింటుంటే ఎగిరి అమెరికాలో వాలుదామా అనిపిస్తోంది! ఒక్కో ప్రదేశపు వైభవాన్నిగూర్చి, ఒక్కో నగర సౌందర్యాన్ని గూర్చి, ఒక్కో వ్యక్తి భోగభాగ్యాలను గూర్చి, సమష్టిగా ఆదేశపు సుసంపన్నతనుగూర్చి, చెప్తుంటే అది దేవేంద్ర లోకమా కలియుగ వైకుంఠమా అని పిస్తోంది. వినటానికే ఇంత విందుగావుంటే కళ్ళారా చూస్తే ఇంకెంత పసందుగావుంటుందో గదా!

దాశరాయి వెంకటేశ్వరరావు గారట నెల్లూరు పత్తేఖాన్‌పేటవాసి, చికాగోలో స్థిరపడి వున్నారట; ఆయన ఒక చిన్న కొండమీద అరవైఎకరాల తోట్లపెట్టి ఒక దివ్యమైన సౌధం కొన్నారట అరవైలక్షల డాలర్లంటే మూడుకోట్ల యాభైలక్షలన్న మాట! సువిశాలమైన తోటయు మనోహరమైన ఆ పరిసరాలతో విలాసగృహమేగాక తోట, లాన్లు, స్విమ్మింగ్‌పూల్, ఆ కొండమీద అక్కడక్కడ అత్యాధునిక కట్టిన నీటొట్లు మున్నగు అత్యాధునిక సౌకర్యాలతో విరాజిల్లుతున్నదట ఆ ప్రాంగణం. కావలి తాలూకావాసి, రేబాల దశరథరామిరెడ్డిగారి అనుచరుడు అతి సౌమ్యుడైన శ్రీ సున్నా కృష్ణయ్య కుమారుడు అక్కడ చాలా వున్నతస్థితిలో వున్నాడట. గోపాలరెడ్డి గారు అమెరికాలో వున్నప్పుడే కృష్ణయ్య దంపతుల వివాహ స్వర్ణోత్సవాన్ని అతి వైభవంగా జరిపారట ఆయన కుమారుడు. మన 'నోబాపాలా' శ్రీ గునుపాటి వెంకట కృష్ణారెడ్డి అక్కడ ఫ్యాక్టరీ నిర్మిస్తుంటే అతనికి ప్రభుత్వంనుండి, స్థానికులనుండి లభిస్తున్న గౌరవాదరాలు అపారమట; జనార్దనరెడ్డి ఆయన అతిథిగా ఫ్యాక్టరీ నిర్మాణ స్థలాన్నికూడా చూసివచ్చినట్లు న్నారు. డాక్టరు ఆళ్లూరు శ్రీనివాసులురెడ్డి, డాక్టరు శారదమ్మ గోపాలరెడ్డి గారిని విందులతో గౌరవించినట్లున్నారు. ఈ విధంగా నెల్లూరీయులు అక్కడ అసంఖ్యాకంగా వుండటమేగాక, ప్రతిఒక్కరు మహోన్నతస్థితిలో వున్నారు.

అమెరికాలో తెలుగువారు ఎంతో మంది వున్నారు. మదరాష్ట్రంలో లాగే రెడ్డి, కమ్మ వేర్పాటు అక్కడ స్పష్టంగా కన్పిస్తున్నాయి! చికాగో "కమ్మపాలెం" అయితే లాస్ ఏంజలిస్ 'రెడ్డిపాలెం' అట. అంటే చికాగోలో కమ్మవారు కేంద్రీకృతమైవుంటే, లాస్‌ఏంజల్సును రెడ్లలో అధికసంఖ్యాకులు తమస్థావరం చేసుకున్నారన్నమాట! పెద్ద వాళ్ళు తెలుగు ఆచార వ్యవహారాలను, పూజా పునస్కారాలను, ఉ. ఓ. తప్ప కుండా పాటిస్తూ గుడులు గోపురాలు కడుతుంటే వారిపిల్లలుమాత్రం వాటన్నిటిని చూసేవారట. నీవు ఇండియనా అమెరికనా అని ప్రశ్నిస్తే నేను అమెరికన్ను అని తెలుగు యువకులు సమాధానం చెప్తున్నారట. పాతతరంపోతే అమెరికాలో ఆంధ్రా యువకులకు తెలుగుభాషేరాకుండా పోయే ప్రమాదముందట. చదువులో విద్యార్థులు, శ్రమపడి పనిచేయటంలో భారతీయ వుద్యోగులు మేరట. అమెరికన్ డాక్టర్లకంటే ఇండియన్ డాక్టర్లు పెద్దలరట ఇండియన్ డాక్టర్లు రోగులను ఆదరంగా పలకరిస్తారని, సాదరంగా చికిత్స చేస్తారని ఒక నమ్మకమట. అందువల్ల ఇండియన్ డాక్టర్లకు అమెరికాలో గిరాకియే కాదు, వారి సంపాదనకూడా చాలా ఎక్కువట. బోస్టన్ హాస్పిటల్ నిర్వాహకులలో కర్నూలుకుచెందిన రెడ్డి ఒకరట; అతను ప్రెసిడెంట్ బుష్‌కు ఎలక్షన్ విరాళం ఇచ్చేంత ఐశ్వర్యవంతుడుగా, విఖ్యాతుడుగావున్నట్లున్నాడు. ఈవిధంగా అక్కడున్న మనవారు వర్ణించేదుల్బ స్థితిలో వున్నారు.

అమెరికాలో భోజనం విషయంలో రసిక పేర తేడా పెద్దగా లేదంటారు జనార్దనరెడ్డి మంచి పండ్లరసం, పరిశుద్ధమైనపాలు, కార్న్, బీఫ్ వగైరా ఆహార పదార్థాలు ప్రెష్‌గా లభిస్తాయట; హాయిగా అరగించవచ్చునట ఆరువందల యాభై ఎకరాలున్న ఒక వ్యవసాయ క్షేత్రాన్ని జనార్దనరెడ్డి సందర్శించారట పైర్లు, పాంటుతప్తి వగైరాలన్నీ ఆక్షేత్రంలో యాంత్రికంగా జరిగిపోతున్నాయట. కుటుంబంలోని ఆడ మగపిల్లలు అందరూ ఆక్షేత్రంలో పనిచేస్తారట. అద్భుతంగా వుందన్నాడు ఆ క్షేత్రం. కృత్రిమ సరస్సులు వాటిచుట్టూ అందమైన బంగళాలు బోట్లవిహారం ఒక విలాసవంతమైన జీవిత దృశ్యమని జనార్దనరెడ్డి అభివర్ణించారు.

అమెరికాలో కుటుంబంలో ప్రతి ఒక్కరికి ఒక కారు వుంటుంది; దేశంలో కొన్ని కోట్ల కార్లు వున్నాయి; ప్రపంచంలోని పెట్రోలు వుత్పత్తిలో సగం అమెరికాకే సరిపోతుందట; పెట్రోల్ ధర ఎక్కువ; ఎవరికాడు వారుతోలుకోవలసిందే, డ్రైవరు వుండడు; రోడ్డుమీద రాకపోకలు అమిత క్రమబద్ధంగా వుంటాయి.

ఆకాశ హర్మ్యాలకు సంబంధించి మొదటి మూడవ స్థానాలు చికాగో నగరానివట, అక్కడ నూటఎనిమిది అంతస్థుల భవనం వున్నదట, దానికిమించి నూటపది అంతస్తులతో భవనాన్ని నిర్మించి రికార్డు సృష్టించాలని ఎవరో ప్రయత్నిస్తున్నారట. నూటఎనిమిది అంతస్తుల భవనాన్ని ఎక్కడానికి దార్లు మూడు దాల్లర్లట. అశ్చర్యకరమైన విషయమేమిటంటే ఈ ఆకాశ హర్మ్యాలకు మూలపురుషుడైన వైనింగ్ అనే ఇంజనీరు ఒక భారతీయ ముస్లింఅట; అతను జీవితంలో ఏదో విమాన ప్రమాదంలో మరణించాడట. ఈ విధంగా చెప్పుకుంటూపోతే ఐశ్వర్యవంతమైన అమెరికా పరిస్థితి, అందులో మన భారతీయుల ఔన్నత్యం, ముఖ్యంగా తెలుగువారి వున్నత స్థితి విశేషాలకంతమేవుండదు. ఇంత అనుభవాలనుగూర్చి రాయల్ ఎగ్జిబిషన్ సొసైటీ ప్రారంభోత్సవంలో భారతీయుడుగా తనకు జరిగినగౌరవాన్ని గూర్చి జనార్దనరెడ్డి వివరించారు. జనార్దనరెడ్డి ఆయన సతీమణి బకింగ్‌హామ్ ప్యాలెస్‌ముందు అట్లా నడచిపోతున్నారట; అంతలో ప్రక్కరోడ్డుమీద ఒక పోలీసు వుద్యోగి తెల్లటి సైకిల్‌మీద దూసుక వచ్చి రోడ్డుకడ్డంగాపెట్టి విజిల్ వేశాడట; అక్షణంలో ఎక్కడ ట్రాఫిక్ అక్కడ ఆగిపోయిందట; తెప్పపాటులో ఆమార్గాన ఒక కారు పోయిందట. అందులో ఒక వ్యక్తి చేయిఊపుతూ వుండి నారట; (వారెవరు) అతనెవరని విచారిస్తే అమెరికా అధ్యక్షుడు బుష్ అని చెప్పారట. లండన్‌లో ట్రాఫిక్ కంట్రోల్ను అంతగా గౌరవిస్తారని జనార్దనరెడ్డి అన్నాడు.

విదేశయాత్ర ముగించుకొని వచ్చిన గోపాలరెడ్డిగారు అంతకుముందుకంటే వుత్సాహంగా వున్నారు. తేటంగా కనపడు న్నారు జనార్దనరెడ్డి నిత్యనూతనోత్సాహి ననుకోండి; యాత్రవల్ల మరింత వుత్సాహవంతుడైనట్లున్నాడు! మొత్తానికి అమెరికా పర్యటన మనవారికి దివ్యమైన ఒక టానిక్కా అనిపిస్తుంది!

## మొలగొలుకు

(2 వ పేజీ తరువాత)

రెడ్డి తనవుపన్యాసంలో ఆ చిత్రమం ఒక ప్రహసనమన్నట్లుగా వ్యాఖ్యానించారు.

రైస్ రాన్బ్లర్ డాక్టర్ అప్పారావు అధ్యక్షతవహించిన సభలో తిరుపతి 'రాప్స్' రిసెర్చి అసోసియేట్ డైరెక్టరు డాక్టరు జి. వెంకటేశ్వరరెడ్డి స్వాగతించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా డైరెక్టరు డాక్టర్ బి వి సుబ్బారావు వరి పరిశోధనాలయం బుచ్చిలో ప్రారంభమైనప్పటినుండి నేటివరకు, ఈ 64 ఏళ్ళలో చేసిన కృషిని, సృష్టించిన మొలగొలుకు రకాలను, సాధించిన విజయాలను పూస గ్రుచ్చినట్లు వివరించారు కలెక్టరు శ్రీ కె. రాజా రెండు కొత్త మొలగొలుకు రకాలు (25600, 28528) కొత్త బి. ఆర్. 145 విత్తనాలను విడుదల చేశారు; మూడురకాల విత్తనాల మినికిట్ సంచులను మొదటగా ఫార్మర్సు ఫోరం అధ్యక్షుడు శ్రీ జక్కా రంగారెడ్డి అందుకున్నారు; మరో ఇద్దరు సన్నకారు రైతులుకూడా స్వీకరించారు.

శ్రీ జనార్దనరెడ్డి తన వుపన్యాసాన్ని కొనసాగిస్తూ సముద్రతీరంవెంబడి దేవలు, కొయ్యలసాగు ఎక్కువైపోయిందని; వరి సాగునువదలి దేవలు కొయ్యం సేద్యాన్ని చేపట్టిన శ్రీ సామంతు గోపాలరెడ్డి, వీటికి సంబంధించి పరిశోధనాకాశాల అవసరాన్ని ప్రస్తావించారని చెప్తూ ఈ కళాశాల త్వరలో ఏర్పాటు చేయబడుతుందని, అది వ్యవసాయవిశ్వవిద్యాలయం క్రిందనే వుండాలని, స్థల నిర్ణయాన్ని రైస్ రాన్బ్లర్. కలెక్టరు నిర్ణయానికి వదలిపెడుతున్నానన్నారు నెల్లూరు కోటేంద్ర ప్రసాద్ రాయ్యం క్షేత్రం మాదల్ క్షేత్రంగా కేంద్రం గుర్తింపు పొందిందని శ్రీ జనార్దనరెడ్డి వెల్లడించారు నిమ్మ పరిశోధనాలయం ఈ సంవత్సరం ఏర్పాటు చేయబడుతుందని, దాన్ని గూడూరులోనే పెట్టమని తాను కోరదలచేదంటూ "వరిచెట్లు వున్న చోట నిమ్మచెట్లో, లేక నిమ్మచెట్లు వున్న చోట వరిచెట్లో" పరిశోధనాలయ స్థల నిర్ణయ బాధ్యత కలెక్టరు శ్రీ రాజాగారిదని జనార్దనరెడ్డి అన్నారు. ఉదయగిరి, ఆత్మకూరు, రాపూరు ప్రాంతంలో నిమ్మ చెట్లే కాకుండా ఇతర పండ్లరకాల సాగుకు వున్న అవకాశాలను పరిశీలించాలనికోరారు. వరిలో హైబ్రిడ్ రకాన్ని తయారుచేయ గలిగిన ఘనత ప్రపంచంలో రెండవదిగా మార్టేరు పరిశోధనాకేంద్రానికి దక్కిందని చెబుతూ, నెల్లూరు పరిశోధనా స్థానంలో కూడా హైబ్రిడ్ రకాన్ని సృష్టించవలసిందిగా రైస్ బ్రీడర్ డాక్టర్ పి. రాఘవరెడ్డిని కోరారు. సమయము సందర్భము ఏమోకాని "పాలిటెక్నిక్ సంగతి ఎట్లున్నా జె. కె. రెడ్డి పాలిటిక్స్‌లో ఇంకా బాగ నంగాలి"అని శ్రీ జనార్దనరెడ్డి అన్నాడు. అంతకుముందు శ్రీ జె. కె. రెడ్డి తన ప్రసంగంలో అగ్రికల్చరల్ పాలిటెక్నిక్‌కు సంబంధించి జనార్దనరెడ్డిగారి పూర్వపు వాగ్దానాన్ని ప్రస్తావించి వుండినారు.

మొలగొలుకు రకాల ప్రదర్శనను శాసనసభ్యుడు శ్రీ జె కె. రెడ్డి ప్రారంభించి వుపన్యసించారు.

పరిశోధనాలయాభివృద్ధికి తోడ్పడుతున్నందుకు అభివందన సూచనగా ఫార్మర్సుఫోరం పక్షంగా శ్రీ జక్కా రంగారెడ్డి రైస్ రాన్బ్లర్ డాక్టర్ అప్పారావు గారిని శాల్వతో సన్మానించారు.

పరిశోధనా స్థానాన్ని చక్కగా నిర్వహిస్తున్నందుకు మంత్రిగారి ప్రశంస లందుకున్న రైస్ బ్రీడర్ డాక్టర్ పి. రాఘవరెడ్డి వందన సమర్పణ చేశారు. ★



## చిత్రసమీక్ష

(7 వ పేజీ తరువాత)

కృత్యాలు ఉత్కంఠ కలిగేలా దర్శకుడు చిత్రీకరించారు. హత్యకావింపబడ్డ పెంపుడుతల్లి, తండ్రి చితులు జ్వాలలై మండుతూవుంటె, భరత్‌ను వాటిమధ్య నిలబెట్టి అతని పుట్టుకరహస్యం వినిపించటం గొప్పగావుంది. వరదరాజ బ్రదర్సు స్క్రీన్‌ప్లే, నాగేశ్వరరావు ఎడిటింగ్ చిత్రాన్ని చకచకా నడిపించాయి.

రాజ్-కోటి సంగీతం, ముఖ్యంగా నేపథ్యసంగీతం చిత్రానికి చాలా అండగా నిలిచింది. సత్యానంద్ మాటలు పొట్టిగా వుండి, పొట్టవాడు గట్టివాడన్నట్టుగా వున్నాయి.

చిరంజీవిచుట్టూ తిరిగిన ముగ్గురు హీరోయిన్లు, రాధ, సోనమ్, వాణీవిశ్వనాథ్‌లలో, రాధకు కొంత ప్రాధాన్యత దక్కింది. సత్యనారాయణ, మోహన్‌బాబు, అల్లు, సుధాకర్, కన్నడ ప్రభాకర్, హిందీ విలన్ ప్రాణ్ అంతా బాగా నటించారు. ★

## సినిమా

(7 వ పేజీ తరువాత)

నటిస్తున్నారు కౌసల్యపిక్చర్స్ చిత్రంలో. ప్రేక్షకులను హాస్యం పేరుతో ఆకర్షించడానికి రాజేంద్రప్రసాద్‌తో పాటు తమాషా యైన టైటిల్ ఉంచే రాలనుకుంటున్నారు దర్శక నిర్మాతలు. అందుకే ఇటీవలం సినిమాహాస్యం వల్ల ప్రేక్షకులకు వినటు ఎక్కువవుతోంది.

### అనూజ స్వేచ్ఛాజీవి

నిర్మాత భాస్కరు అప్పారావు నటించాయమనుకున్న పరిణయమనదిత వెండితెరకి అనుజ ఇప్పుడు విడిపోయింది. మళ్ళీ సినిమాలలో రాన్నుంచి ప్రయత్నిస్తోంది. ★



### సూళ్ళూరుపేట డి॥ ము॥ కోర్టులో

O. P. No. 5/90

గండికోట పెద్దవెంకమ్మ -పిటీషనరు

జనరల్ నోటీసు

చనిపోయిన గండికోట వెంకయ్యకు రావలసిన మొత్తములు, ఆతనివల్ల పిటీషనరుకు రావలెనని కోరుతూ వారసత్వపు పిటీషను దాఖలు చేసికొనివున్నందుకు ఎవ్వరికైనను ఏవిధమైన ఆక్షేపణలున్న యెడల 6.9.90 తేది పగలు 10 గంటకు పైకోర్టు వారిఎదుట హాజరై తెల్పుకొనేది. లేనిచో పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెల్పడమయినది.

-యం. వీరయ్య

పిటీషనరు తర్పు అడ్వకేటు





### నెల్లూరు అఫిషియల్ రిసీవరు కోర్టులో

కోవూరు సబ్‌కోర్టు ఐ. పి. నం. 19/88

కరారపాటి వెంకటకృష్ణయ్య

S/O. వెంకటరత్నం,

జొన్నవాడ గ్రామం, ఆత్మకూరు తాలూకా -ఇన్‌సాల్వెంటు

పై నంబరు ఐపి లోని ఇన్‌సాల్వెంటు దాలూకు భూములను 1400 వసలికి అనగా 1.7.90 నుండి 30.6.91 తేది వరకు కౌలుకు 29.8.90 తేది పగలు 3 గంటకు నెల్లూరులో ఈ ఆఫీసులో నాపన్ల బహిరంగముగా వేలము వేయబడును. పోటీదారులు పేరులు ఇచ్చిన ఎక్కువ ఈ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

-వి. అంకిరెడ్డి

అఫిషియల్ రిసీవరు.నెల్లూరు.

# • శ్రద్ధాంజలి •



మా అభివృద్ధికి నిరంతరం శ్రమించి
మా ఉన్నత స్థితికి కారకులైన

## శ్రీ కొండా రామచంద్రారెడ్డిగారు

రిటైర్డ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్-నెల్లూరు.

8-8-90 తేది బుధవారం మాకు దూరమై
పరమాత్మకు చేరువైనారు. వారి ఆత్మశాంతికై
భగవంతుని ప్రార్థిస్తున్నాము

## ఉత్తరక్రియలు

21-8-90 తేది మంగళవారం-నిలుపు
22-8-90 తేది బుధవారం-ఎత్తురేవు
నెల్లూరు రామమూర్తినగర్‌లో మా స్వగృహమునందు జరుగును
బంధుమిత్రులు తెలియగోరుతాము.

కొండా సుజాతమ్మ-భార్య

కుమారులు-కోడళ్ళు :
కొండా శివకుమార్ రెడ్డి-ప్రసన్నలక్ష్మి
,, హరిప్రసాద్ రెడ్డి-పద్మ
,, నాగార్జునరెడ్డి-చెంచులక్ష్మి
,, రవీంద్రచంద్రారెడ్డి-మాధవి

కుమార్తెలు-అల్లుళ్ళు
యం. ఉమ-జయరాంరెడ్డి
శ్రీమతి కె. లీల
అక్క-కోడూరు రాజమ్మ
చెల్లెలు-జెట్టి బుజ్జమ్మ-చంద్రశేఖరరెడ్డి

మనుమలు : వంశి, ధీరజ్‌రాం, దీపక్‌రాం, రవికిరణ్, శేషు.

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore